ఏప్రిల్ : మిశ్రమ కాలం. మీ కష్టాన్ని నమ్ముకుని ముందుకు సాగితే అనుకున్న ఫలితాలు సాధిస్తారు. హుషారుగా పని చేయాల్సిన కాలమిది. మాట పట్టింపులకు పోకూడదు. వృథా ప్రయాణాలు చేయకండి. శత్రువులతో జాగ్రత్త. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదు. మాటల విషయంలో జాగ్రత్త. ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడాలి. శ్రీ వేంకటేశ్వర స్వామి సందర్శనం శుభప్రదం.

మే : మధ్యమ ఫలితాలున్నాయి. మీమీ రంగాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఆత్మవిశ్వాసమే శ్వాసగా ముందుకు సాగితే విజయం వరిస్తుంది. అడ్డుతగిలేవారున్నారు. కీలక విషయాల్లో పెద్దల సూచనలు అమృత గుళికల్లా పనిచేస్తాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ బద్ధకాన్ని దరిచేరనీయకండి. ఆరోగ్యమే మహా భాగ్యం అని మరువకండి. శ్రీ ఆంజనేయ ఆరాధన శుభప్రదం.

జూన్ : భవిష్యత్తుకు సంబంధించిన విషయాలలో స్పష్టత వస్తుంది.సమాజంలో కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తారు. అనుకున్న పనులు నెరవేరుతాయి. అవగాహన లోపం లేకుండా చూచుకోవాలి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. తోటి వారితో సంతోషాన్ని పంచుకుంటారు. ధన, వస్త్రలాభాలు కలవు. ఆలోచించి ఖర్చు పెట్టాలి. సూర్యనారాయణమూర్తి ఆరాధన చేయడం వల్ల మంచి జరుగుతుంది.

జులై : మనస్సుపెట్టి పనిచేస్తే అనుకూలఫలితాలు వస్తాయి. వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగాల్లో శుభకాలం. మనోధైర్యంతో ప్రయత్నించిన కార్యములు సాధించుట, దేహారోగ్యం, సంతోషం, వస్త్ర ధాన్యాది లాభాలు కలుగుతాయి. విద్యా, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయమై అధికారులను కలుస్తారు. ఫలితం సానుకూలంగా వస్తుంది. విదేశ ప్రయాణాలు ఉన్నాయి. ఋణబాధ ఎక్కువ. విష్ణు ఆరాధన చేస్తే మంచిది.

ఆగష్టు : "సాధనాత్ సాధ్యతే సర్వం" అన్న వాక్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకుసాగాలి. చిత్తశుద్ధితో పనిచేసి విజయాలను సొంతం చేసుకుంటారు. ధర్మకార్యాలను చేపడతారు. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. తరచూ నిర్ణయాలు మార్చడం ద్వారా ఇబ్బందులు ఎదురౌతాయి. బంధువులతో ప్రేమగా వ్యవహరించాలి. అపకీర్తి కలిగించేవారు ఎదురవుతారు. ఒక వార్త మనస్తాపానికి గురిచేస్తుంది. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. భయాందోళనలు విడనాడాలి. ఆంజనేయ ఆరాధన శుభప్రదం.

సెప్టెంబరు : శుభకార్యాల్లో పాల్గొంటారు. ఆస్తిని వృద్ధి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణంలో ఆటంకాలు ఎదురౌతాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేయని తప్పుకు నిందపడాల్సి వస్తుంది. విదేశీ ప్రయాణాలు సూచితం. అడ్డుతగిలేవారున్నారు. మనోవిచారం కలుగకుండా చూచుకోవాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందడుగు వేస్తే మేలు జరుగుతుంది. లలితాదేవి ఆరాధన శుభదాయకం.

అక్టోబరు : సుఖసౌఖ్యములున్నాయి. తలపెట్టిన కార్యాలను మనోధైర్యంతో పూర్తి చేస్తారు. ఆరోగ్యం అనుకూలంగా ఉంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. తోటివారితో ఆనందంగా గడుపుతారు. విద్యా, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో సత్సంబంధాలు ఏర్పడతాయి. కీలకమైన చర్చలు ఫలిస్తాయి. విదేశ ప్రయాణాలు ఉన్నాయి. ఋణసమస్యలు లేకుండా చూచుకోవాలి. ఇష్టదైవ ప్రార్థన శుభాన్నిస్తుంది.

నవంబరు : క్రమంగా దైవబలం పెరుగుతుంది. భవిష్యత్‌కు సంబంధించిన విషయాల్లో స్పష్టత వస్తుంది. సకాలంలో పనులు పూర్తిచేసుకోవాలి. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. పెద్దల ఆశీస్సులుంటాయి. ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. కీలక సమయాల్లో ధైర్యంగా వ్యవహరిస్తారు. కలహాలకు తావివ్వరాదు. చేయని పొరపాటుకు బాధ్యత వహించాల్సి వస్తుంది. శ్రీలక్ష్మీ గణపతి ఆరాధన శుభప్రదం.

డిసెంబరు : ఏకాగ్రతతో పనిచేసి సత్ఫలితాలను అందుకుంటారు. శారీరక శ్రమ అధికమవుతుంది. తోటివారి సహకారం లభిస్తుంది . ఆర్థికంగా పురోగతి ఉంటుంది.ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. దగ్గరి వారిని దూరం చేసుకోకండి. ఆటంకాలను మనోధైర్యంతో ఎదుర్కోవాలి. శ్రీరామ నామాన్ని జపిస్తే మేలు జరుగుతుంది.

జనవరి 2018 : మనోభీష్టములు నెరవేరుతాయి.మీమీ రంగాల్లో ఆత్మవిశ్వాసం మరియు పట్టుదలతో అనుకున్న పనిని సాధిస్తారు. మీ విజయానికి మిత్రుల సహకారం తోడవుతుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ఆర్థికంగా నష్టాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. బంధువులతో విభేదించకుండా ఉండటం మంచిది. సమయానికి ఆహార విశ్రాంతులు తీసుకోవాలి. మనోబలం పెరగడానికై ఇష్ట దైవధ్యానం చేయాలి.

ఫిబ్రవరి : తెలివిగా ఆలోచించి విజయం సాధిస్తారు. దైవబలం రక్షిస్తుంది. ఆత్మస్థైర్యంతో పనులు పూర్తిచేస్తారు. శ్రమ పెరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోరాదు. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. పొదుపు సూత్రాన్ని పాటించాలి. లక్ష్మీ ఆరాధన శుభప్రదం.

మార్చి : మంచి ఫలితాలున్నాయి. ఆర్థికంగా బలపడతారు. ఇంట్లో శుభకార్యక్రమాలు జరుగుతాయి. పండితులతో విజ్ఞాన సంబంధమైన విషయాలు చర్చిస్తారు. ఆలోచనా పరిధి పెంచుకుంటారు. బంధుమిత్రులను కలుస్తారు. ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. దుష్టులకు దూరంగా ఉండాలి. అనవసరమైన చర్చల్లో తలదూర్చకండి. చిరునవ్వుతో ఇబ్బందులను దూరం చేసుకోవచ్చని మరువకండి. తల్లిదండ్రుల ఆశీర్వచనాలు గొప్పవారిని చేస్తాయి.



వృషభరాశి ఫలితములు

ఆదాయం - 2	వ్యయం - 8	రాజపూజ్యం - 7	అవమానం - 3

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్ధంలో కేతు బలం 25%, గురు బలం 25% కలదు. ద్వితీయార్థంలో రాహు బలం 25% కలదు. మొత్తం75% వృషభరాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం: వృషభరాశి వారికి 3 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. గురువు, కేతువు ప్రథమార్ధంలో యోగిస్తున్నారు. రాహువు ద్వితీయార్ధంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - పంచమంలో ఉన్నందున కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. చేపట్టిన పని స్వల్ప ప్రయత్నంతోనే పూర్తయిపోతుంది. కీలక వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది.

రాహువు : 18-8-2017 నుండి రాహువు - తృతీయంలో ఉన్నందున ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనలాభం కలుగుతుంది. కీర్తి పెరుగుతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరులతో అనుకూలంగా ఉండాలి.

కేతువు : 8-8-2017 వరకు కేతువు - దశమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం సంతోషం కలదు. శరీరబలం పెరుగుతుంది. సర్వత్రా సుఖం లభిస్తుంది.

దోషకాలం :

గురువు : 12-9-2017 నుండి గురువు - షష్ఠంలో ఉన్నందున కుటుంబ సభ్యులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇంటా బయటా జాగ్రత్తగా వ్యవహరించాలి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - సప్తమంలో ఉన్నందున ఖర్చులు పెరుగుతాయి. ధనం విషయంలో జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. విదేశయోగం ఉంటుంది. 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - అష్టమంలో ఉన్నందున పనులు నిదానిస్తాయి. శాంతంగా మాట్లాడాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థికంగా నియంత్రణ అవసరం. ఆర్థిక బలానికి, శుభం కలగడానికి శని ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 8-8-2017 వరకు రాహువు - చతుర్థంలో ఉన్నందున మనస్సును నిశ్చలంగా ఉంచుకోవాలి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 నుండి కేతువు - నవమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో అభివృద్ధి తక్కువ. ప్రయాణాలు చేస్తారు. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : సత్ఫలితాలున్నాయి. తలపెట్టిన పనిలో విజయం సాధిస్తారు. వ్యాపారంలో ఆర్థిక లాభాలు ఉంటాయి.ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. శత్రువులపై మీదే పై చేయి అవుతుంది. మొహమాటం వల్ల అనవసర ఖర్చులు పెరుగుతాయి. మీ పై అధికారులతో అతి చనువు పనికిరాదు. శివారాధన చేస్తే మేలు.

మే : మధ్యమ ఫలితాలున్నాయి. చేపట్టిన పనిలో శ్రమ పెరగకుండా చూచుకోవాలి. స్వల్ప ధనలాభం ఉంది. ఒక విషయంలో మనఃసంతోషాన్ని పొందుతారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. బంధుమిత్రులతో వివాదాలకు పోకూడదు. ఆర్థిక నియంత్రణ అవసరం. గిట్టనివారితో జాగ్రత్త. విదేశీయానం సూచితం. విష్ణుసహస్రనామాలు చదివితే మంచి జరుగుతుంది.

జూన్ : మిశ్రమ కాలం. చేపట్టే పనిలో ఆటంకాలు ఎదురౌతాయి. వ్యాపారంలో జాగ్రత్తలు అవసరం. ఆర్థికపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. విదేశీయానం సూచితం. కొందరి ప్రవర్తన ఇబ్బందనిపిస్తుంది. చేయని పొరపాటుకు నింద వహించాల్సి వస్తుంది. బంధువులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి దర్శనం చేస్తే మంచి జరుగుతుంది.

జులై : పట్టుదలతో పనిచేస్తే అంతిమ విజయం మీదే. వృత్తి ఉద్యోగాల్లో సంతృప్తికరమైన జీవితం ఉంది. ఆర్థికంగా అనుకూల కాలం. మీదైన ప్రతిభతో ప్రాచుర్యం పొందుతారు. అభివృద్ధి గురించి ఆలోచిస్తారు. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. అపోహలతో కాలాన్ని వృథా చేయకండి. ఈశ్వర సందర్శనం చేయడం మంచిది.

ఆగష్టు : అమోఘమైన కాలం. విజయ సోపానాలను అధిరోహిస్తారు. సమాజంలో కీర్తి పెరుగుతుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. ఒక తీపి వార్తను వింటారు. వ్యాపారంలో ఆర్థికంగా ఎదుగుతారు. వస్త్ర, ధాన్య, ధనలాభాలుంటాయి. బంధుమిత్రుల నుంచి సానుకూల స్పందన ఉంటుంది. మనోల్లాసం, ధర్మసిద్ధి, మంచి ఆరోగ్యం, ఆనందం, ఉత్సాహం, సుఖం ఉంటాయి. ఇష్టదైవ ప్రార్థన చేయడం ద్వారా మరింత శుభఫలితాలు పొందుతారు.

సెప్టెంబరు : మొదలు పెట్టిన పనులను పూర్తిచేసేవరకూ పట్టుదల వదలకండి. ఖర్చులు పెరగకుండా చూచుకోవాలి. బంధుమిత్రుల అండదండలు లభిస్తాయి. పిల్లల ప్రగతి ఆనందాన్ని కలిగిస్తుంది. కుటుంబపరంగా కలిసివస్తుంది. ఆరోగ్యరీత్యా శుభఫలితాలున్నాయి. స్థానచలన సూచితం. బుద్ధిబలం పెరుగుతుంది. సమాజంలో మీ విలువ తగ్గకుండా చూచుకోవాలి. వ్యాపారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శత్రుపీడ తొలుగుతుంది. సాయి నామస్మరణ చేస్తే ఉత్తమం.

అక్టోబరు : కార్యసాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా మనోధైర్యంతో ముందడుగు వేసి సఫలీకృతులౌతారు. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యయ భారం పెరగకుండా చూచుకోవాలి. విదేశీయానం సూచితం. అప్పులు చేయకుండా జాగ్రత్తపడండి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆంజనేయ స్వామి ఆరాధన శుభదాయకం.

నవంబరు : ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ ఆత్మస్థైర్యంతో అనుకున్నది సాధిస్తారు. దేహారోగ్యం ఉంటుంది. వస్త్ర, ధాన్యాది లాభములు కలుగుతాయి. మీపై అధికారులతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలి. డబ్బులను పొదుపుగా వాడుకోవాలి. విరోధాలకు దూరంగా ఉండాలి. కుటుంబ బాధ్యతలను స్వీకరిస్తారు. ప్రయాణ సౌఖ్యం ఉంది. ఆరోగ్యం సహకరిస్తుంది. శివారాధన శుభప్రదం.

డిసెంబరు : ప్రయత్నపూర్వక విజయాలున్నాయి. అనుభవజ్ఞుల సలహాలతో విజయం సాధిస్తారు. మీ ప్రత్యర్థులు మీ ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తారు. మీ ప్రమేయం లేకుండానే మిమ్మల్ని నిందిస్తారు. వస్త్రలాభం ఉంటుంది. వృథా ప్రయాణాల వల్ల నిరుత్సాహం, విచారం, కలుగుతాయి. సత్తువ ఉన్న భోజనాన్ని తీసుకోవాలి. శత్రువుల జోలికి పోరాదు. దుర్గారాధన వల్ల మేలు జరుగుతుంది.

జనవరి 2018 : సుస్పష్టమైన ఆలోచనలతో పనిచేస్తే విజయం వరిస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తారు. అనుకున్న పనులు నెరవేరుతాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. గందరగోళ పరిస్థితులనుండి బయట పడతారు. ఆలోచించి ఖర్చు పెట్టాలి. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోంచి చూడకండి. ఆ ధోరణి అపార్థాలకు దారితీస్తుంది. నారాయణ స్తోత్ర పారాయణ వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మశక్తి పెరుగుతుంది.

ఫిబ్రవరి : బాగా కష్టపడి పనిచేస్తే లక్ష్యాలను చేరుకుంటారు. పనులలో ఆటంకాలు ఎదురౌతాయి. ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. ఒక ముఖ్యమైన విషయంలో పెద్దల సహాయం అందుతుంది. బంధు మిత్రులను కలుస్తారు. మీకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మానసిక ప్రశాంతత తగ్గకుండా చూచుకోవాలి. గృహరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. వేంకటేశ్వరస్వామి దర్శనం ఉపకరిస్తుంది.

మార్చి : నైపుణ్యంతో పనులను పూర్తి చేస్తారు. తోటివారి సహకారం ఉంటుంది. కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. సంతోషకరమైన వార్త వింటారు. ఆరోగ్యం సహకరిస్తుంది. ఆత్మీయులు ప్రేమాభిమానాలు కురిపిస్తారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. పెద్దల సహకారంతో సానుకూల పరిస్థితులు ఏర్పడతాయి. వివాదాలవల్ల ప్రశాంతత లోపిస్తుంది. ఎట్టిపరిస్థితిలోనూ బద్ధకాన్ని దరిచేరనీయకండి. “ఓం నమో నారాయణాయ” అని జపించడం వల్ల సత్ఫలితాలు వస్తాయి.



మిథునరాశి ఫలితములు

ఆదాయం - 5	వ్యయం - 5	రాజపూజ్యం - 3	అవమానం - 6

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9,11రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3,6,11 రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్ధంలో రాహు బలం 25%, శని బలం 25% కలదు. ద్వితీయార్థంలో గురు బలం 25% కలదు. మొత్తం 75% మిథునరాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం: మిథునరాశి వారికి 3 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. శని,రాహువులు ప్రథమార్ధంలో యోగిస్తున్నారు. గురువు ద్వితీయార్థంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

గురువు : 12-9-2017 నుండి గురువు పంచమంలో ఉన్నందున కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. చేపట్టిన పని స్వల్ప ప్రయత్నంతోనే పూర్తయిపోతుంది. కీలక వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - షష్ఠంలో ఉన్నందున చేపట్టే పనులలో విజయం సాధిస్తారు. బంధుమిత్రులను కలిసి స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. ఒక సంఘటన లేదా ఒక వార్త మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మీరు వేసే భవిష్యత్ ప్రణాళికలు అనుకూలిస్తాయి. ధనధాన్యాలు సమృద్ధిగా ఉంటాయి. సొంత ఇంటికి సంబంధించిన పనులను మొదలుపెడతారు. గృహప్రాప్తి ఉంది. ఆస్తిని వృద్ధి చేస్తారు.

రాహువు : 18-8-2017 వరకు రాహువు - తృతీయంలో ఉన్నందున ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనలాభం కలుగుతుంది. కీర్తి పెరుగుతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరులతో అనుకూలంగా ఉండాలి.

దోషకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - చతుర్థంలో ఉండుటచే విదేశీ ప్రయాణాలు మాత్రం ఫలిస్తాయి. కొత్త పనులు ఆరంభించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో ఖర్చులు పెరుగుతాయి. అలసట ఎక్కువ. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - సప్తమంలో ఉన్నందున ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. విదేశయోగం ఉంటుంది. శని ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 18-8-2017 నుండి రాహువు - ద్వితీయంలో ఉన్నందున వాక్పారుష్యం వల్ల కష్టాలు చుట్టుముడతాయి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు - నవమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో అభివృద్ధి తక్కువ. ప్రయాణాలు చేస్తారు. 18-8-2017 నుండి కేతువు అష్టమంలో ఉండుటచే కొన్ని ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. ప్రయాణాలు చేస్తారు. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : శ్రేష్ఠమైన కాలం. అనుకున్న పనులు సులువుగా సాధించడానికి ఇది సరైన సమయం. తోటి వారి సహాయ సహకారాలు అందుతాయి. ఆరోగ్యం అన్ని విధాలా సహకరిస్తుంది. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. అర్థలాభం.మీ బుద్ధిబలంతో కీలక సమస్యలను పరిష్కరించి అందరి మన్ననలను పొందుతారు. మాతృసౌఖ్యం, ధనధాన్యవృద్ధి, సన్మానం, సుఖం, విద్యావంతులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. గణపతి ఆరాధన చేస్తే మంచిది.

మే : మిశ్రమ కాలం. మీ బలాబలాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే సత్ఫలితాలు వస్తాయి.ఆటంకాలకు భయపడవద్దు. అనుకున్న పని నెరవేరుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. సంతోషంగా గడుపుతారు. వస్త్ర, ధాన్యాది లాభములు, మనోధైర్యం, విద్య, వినోదసుఖం కలుగుతాయి. ఆర్థిక విషయాల్లో ఆచి తూచి వ్యవహరించండి. కోపం అదుపులో పెట్టుకోండి. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సందర్శనం మేలు చేస్తుంది.

జూన్ : మీకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేస్తారు. మౌనంగా మీ పని మీరు చేసుకుపోతే ఇబ్బందులు దరిచేరవు. కుటుంబ సభ్యుల సలహాలతో విజయాలు సాధిస్తారు. స్వల్ప ధనలాభం, మనః సంతోషం కలుగుతాయి. శారీరక శ్రమ పెరుగుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. వివాదాలకు దూరంగా ఉండాలి. ఈశ్వర సందర్శనం మరియు సాయిబాబా వారి సచ్చరిత్ర పారాయణ శుభాన్నిస్తాయి.

జులై : ఉద్యోగంలో స్థానచలనం, ఖర్చులు పెరుగుతాయి. వ్యాపారంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. చేపట్టిన పనులు కొద్దిగా ఆలస్యమవుతాయి. అప్పుల విషయంలో జాగ్రత్త. శ్రమ అధికమౌతుంది. గృహ రక్షణ విషయంలో భద్రతను పెంచాలి. బంధుమిత్రులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోండి. నవగ్రహ ఆలయ సందర్శనం శుభప్రదం.

ఆగష్టు : ప్రయత్నాలు ఫలిస్తాయి. సమాజంలో గుర్తింపు లభిస్తుంది. ధనధాన్యసమృద్ధి, లాభం, సుఖం, భోజన సౌఖ్యం ఉంటుంది. కుటుంబ సభ్యులతో వాగ్వాదాలకు పోకూడదు. ప్రయాణంలో జాగ్రత్తలు అవసరం. కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త. విష్ణుసహస్రనామ స్తోత్రం చదవాలి.

సెప్టెంబరు : శుభకాలం. వృత్తి, ఉద్యోగాల్లో అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆర్థికాభివృద్ధి ఉంటుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. మధుర పదార్థాలు స్వీకరిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. మీమీ రంగాలలో విజయం సాధించే దిశగా ముందుకు సాగుతారు. కీర్తి పెరుగుతుంది. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని మధుర క్షణాలను గడుపుతారు. సమాచార లోపం లేకుండా చూచుకోవాలి. ఇష్టదైవ ప్రార్థన చేస్తే మంచిది.

అక్టోబరు : ధర్మచింతనతో వ్యవహరిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. గొప్పవారితో పరిచయం ఏర్పడుతుంది. నలుగురికీ ఆదర్శంగా నిలుస్తారు. మాతృసౌఖ్యం, సంతోషం, ధనధాన్యవృద్ధి, బుద్ధిబలం, కార్యసిద్ధి ఉన్నాయి. దైవబలం సంపూర్ణంగా రక్షిస్తోంది. ఎంత వత్తిడి ఉన్నా ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకండి. సూర్యనారాయణ మూర్తి ఆరాధన శుభదాయకం.


నవంబరు : పనులను వాయిదా వేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. అధికారుల సహాయంతో ఒక పని పూర్తి చేస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. కుటుంబ సభ్యులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. తల్లిదండ్రుల ఆశీర్వచనంతో సమస్యలు తగ్గుముఖం పడతాయి.

డిసెంబరు : మీమీ రంగాల్లో శ్రద్ధగా పనిచేయాలి. అందరినీ కలుపుకు పోవడం వల్ల సమస్యలు తగ్గుతాయి. ఆర్థికప్రణాళికలను రచిస్తారు. శ్రమ అధికమవుతుంది. ఆవేశాలకు పోకూడదు. ప్రయాణాల్లో అశ్రద్ధ వద్దు. పనులయందు విజయం కోసమై గోవిందనామాలు చదివితే మంచి జరుగుతుంది.

జనవరి 2018 : వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగాల్లో మేలైన ఫలితాలున్నాయి. శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో పెట్టుబడులు అనుకూలిస్తాయి. చంచల స్వభావం మంచిది కాదు. బంధుమిత్రులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన మేలైన ఫలితాలను ఇస్తుంది.

ఫిబ్రవరి : ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి అనుకున్న పనులను పూర్తి చేస్తారు. కీర్తి పెరుగుతుంది. సంతోషంగా గడుపుతారు. భోజన సౌఖ్యం ఉంది. దైవశక్తి మిమ్మల్ని కాపాడుతోంది. ఆరోగ్యం సహకరిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. అనవసర విషయాల్లో మౌనం వహించడం ఉత్తమం. గణపతి ఆరాధన శుభాన్నిస్తుంది.

మార్చి : గత మాసంలోని ఫలితాలు కొనసాగుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో జయకేతనం ఎగురవేస్తారు. శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. మీ జీవితానికి సంబంధించిన ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. ఆర్థికంగా విజయాలు సాధిస్తారు. విజ్ఞానపరంగా అభివృద్ధి చెందుతారు. ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ముఖ్యమైన విషయాల్లో ఓర్పు అవసరం. శివనామస్మరణ చేయడం ఉత్తమం.



కర్కాటకరాశి ఫలితములు

ఆదాయం - 14	వ్యయం - 2	రాజపూజ్యం - 6	అవమానం - 6

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ద్వితీయార్ధంలో శని బలం 25% కలదు. మొత్తం 25% కర్కాటకరాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం : కర్కాటకరాశి వారికి 1 గ్రహం శుభాన్నిస్తోంది. శని ద్వితీయార్ధంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

శని : 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - షష్ఠంలో ఉన్నందున చేపట్టే పనులలో విజయం సాధిస్తారు. బంధుమిత్రులను కలిసి స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. ఒక సంఘటన లేదా ఒక వార్త మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మీరు వేసే భవిష్యత్ ప్రణాళికలు అనుకూలిస్తాయి. ధనధాన్యాలు సమృద్ధిగా ఉంటాయి. సొంత ఇంటికి సంబంధించిన పనులను మొదలుపెడతారు. గృహప్రాప్తి కలదు. ఆస్తిని వృద్ధి చేస్తారు.

దోషకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - తృతీయంలో ఉన్నందున మాట విలువను కాపాడుకోవాలి. బంధువులతో గొడవలు తెచ్చుకోకండి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో ఓర్పు అవసరం. ఆస్తిని వృద్ధి చేయడంలో ఇబ్బందిపడతారు. ఆర్థికపరంగా నెమ్మదిస్తారు. 12-9-2017 నుండి గురువు - చతుర్థంలో ఉండుటచే విదేశీ ప్రయాణాలు మాత్రం యోగిస్తాయి. గురు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - పంచమంలో ఉన్నందున పనులు ఆలస్యమవుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. కష్టాలు ఎదురౌతాయి. శని ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 18-8-2017 వరకు రాహువు – ద్వితీయంలో ఉన్నందున వాక్పౌరుషం వల్ల కష్టాలు చుట్టుముడతాయి. గౌరవం తగ్గుతుంది. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి. 18-8-2017 నుండి రాహువు – జన్మంలో ఉన్నందున విదేశీ ప్రయాణాలు చేస్తారు. ఓర్పు అవసరం. మాట విలువను కాపాడుకోవాలి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు అష్టమంలో ఉండుటచే కొన్ని ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. ప్రయాణాలు చేస్తారు. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి. 18-8-2017 నుండి కేతువు – సప్తమంలో ఉన్నాడు. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : లక్ష్యసాధనలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో విజయాన్ని సాధిస్తారు. ఉత్సాహం తగ్గకుండా పనిచేయాలి. స్వల్ప ధనలాభం. శారీరక శ్రమ పెరుగుతుంది. అయినవారితో జాగ్రత్త. అకాలభోజనం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోండి. గిట్టనివారు తప్పుదోవ పట్టిస్తారు. చిన్న చిన్న అంశాలను పెద్దవిగా చేసుకోవడం సరికాదు. దుర్గా ఆరాధన శుభప్రదం.

మే : చిత్తశుద్ధితో కార్యములందు విజయం సాధిస్తారు. నూతన వస్త్రలాభం. గురువుల యందు భక్తి శ్రద్ధలు ఉంటాయి. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు రాకుండా జాగ్రత్తపడాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపండి. ఆర్థికంగా పొదుపు సూత్రాన్ని పాటించాలి. స్థానచలనం సూచితం. అధికారుల కోపానికి గురవకుండా, ఓర్పుగా వ్యవహరించండి. శివారాధన వల్ల మంచి జరుగుతుంది.

జూన్ : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పోరాడి విజయం సాధిస్తారు. తోటి వారి సహకారం అందుతుంది. ఆర్థిక పరంగా అప్పులు కాకుండా చూచుకోవాలి. స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. మానసిక ఆనందం కలిగి ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బంధువుల సహకారం లభిస్తుంది. ప్రతి విషయాన్ని కుటుంబంతో చర్చించి మొదలుపెట్టాలి. లక్ష్మీ సహస్రనామం చదివితే మంచి జరుగుతుంది.

జులై : మిశ్రమ ఫలితాలున్నాయి. మనోధైర్యంతో చక్కటి ఫలితాలు సాధిస్తారు. వస్త్ర, ధాన్యలాభాలు ఉంటాయి. పనులయందు ఆటంకాలు కలుగుతాయి. విశ్రాంతి లోపిస్తుంది. తొందరపాటు చర్యలొద్దు. ఎవ్వరినీ ఎక్కువగా నమ్మరాదు. మనసును స్థిరంగా ఉంచుకోవాలి. అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. వృథా సంచారం. వేంకటేశ్వరస్వామి ఆరాధన శుభదాయికం.

ఆగష్టు : విజ్ఞానవంతమైన ఆలోచనలతో మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలు అమృత గుళికల్లాగా పనిచేస్తాయి. పెద్దలు సూచించిన బాటలో నడిస్తే మేలైన ఫలితాలు వస్తాయి. సొంత నిర్ణయాలు పనిచేయవు. దుష్ట జన సహవాసం మంచిది కాదు. అనవసర ఖర్చులు పెంచుకోకండి. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. సంకుచిత విమర్శలను పట్టించుకోకండి. విష్ణుసహస్రనామ స్తోత్రం చదివితే మంచిది.

సెప్టెంబరు : బాధ్యతలను గుర్తెరిగి సమయానుకూలంగా ముందుకుసాగితే విజయం దక్కుతుంది. మీదైన రంగంలో ప్రగతిని సాధిస్తారు. గౌరవ సన్మానాలు అందుకుంటారు. ఆర్థికంగా పుంజుకుంటారు. బంధుమిత్రులను కలుపుకుపోవాలి. మీ బుద్ధిబలంతో కీలక సమస్యలకు పరిష్కారమార్గాలను కనుగొంటారు. మానసిక ప్రశాంతత కోసం దైవచింతన అవసరమవుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. సూర్య ఆరాధన చేస్తే మంచిది.

అక్టోబరు : మంచి ఆలోచనా సారమే అదృష్టప్రాప్తి అని గుర్తిస్తారు. గొప్ప కార్యాలకు శ్రీకారం చుడతారు. మన ప్రక్కనే ఉండి ఆరోపణలు చేసేవారున్నారు, తెలివిగా వ్యవహరిస్తే సరిపోతుంది. భోజన సౌఖ్యం ఉంటుంది. కుటుంబ వ్యక్తులతో సమాచారలోపం రాకుండా చూసుకోవాలి. మనశ్శాంతి తగ్గకుండా కాపాడుకోవాలి. ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తే మంచి జరుగుతుంది.

నవంబరు : మీరు చేసే పనిలో ఓర్పు, సహనం, పట్టుదల చాలా అవసరమవుతాయి. మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వస్త్ర ధాన్యాది లాభములుంటాయి. గిట్టని వారితో మితభాషణం అవసరం. స్థాన చలనం సూచితం. అప్పుల వల్ల వత్తిడి పెరగకుండా చూచుకోవాలి. ఆరోగ్యం సహకరిస్తుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఆంజనేయస్వామి ఆరాధన శుభదాయకం.

డిసెంబరు : మీమీ రంగాల్లో క్రమశిక్షణతో పనిచేసి మంచి ఫలితాలను అందుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాల్లో శోధన చాలా అవసరం. వ్యాపారంలో మీరు చేసే ఆలోచనల్ని ఎదుటివారితో పంచుకోవడం ద్వారా సాధ్యాసాధ్యాలను అంచనా వేయవచ్చు. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించండి. అనవసర భయాందోళనలకు గురౌతారు. ఈశ్వర సందర్శనం ఉత్తమ ఫలితాన్నిస్తుంది.

జనవరి 2018 : మిశ్రమ కాలం. వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగాల్లో సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. తప్పులు జరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. మంచి పనులు చేస్తారు. కీర్తి పెరుగుతుంది. ఒక విషయంలో మానసిక సంతోషాన్ని పొందుతారు. కుటుంబ సభ్యులతో ఓర్పుగా వ్యవహరించాలి. అనవసర ఖర్చులు తగ్గించుకోండి. అష్టలక్ష్మీ స్తుతి మనశ్శాంతినిస్తుంది.

ఫిబ్రవరి : మీ పై అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. కీలక విషయాల్లో మెట్టుదిగి పనిచేయాలి. ఉద్యోగంలో స్థానచలనం సూచితం. ఎవ్వరినీ అతిగా నమ్మకండి. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. గిట్టనివారు ఇబ్బందులను సృష్టిస్తారు. దైవధ్యానంతో ఆపదలనుండి బయటపడతారు. బద్ధకాన్ని దరిచేరనీయకండి. అనుకోని ఖర్చులు వచ్చిపడతాయి. కొందరి ప్రవర్తన బాధ కలిగిస్తుంది. శివనామస్మరణ మంచిచేస్తుంది.

మార్చి : వ్యాపార విషయంలో మీ అంతర్వాణి చెప్పినదాన్ని అమలుచేయండి. కుటుంబ సభ్యుల అండదండలు అవసరమవుతాయి. మిత్రుల ద్వారా కొత్త విషయాలను తెలుసుకుంటారు. కొత్త ఆలోచనలు వికసిస్తాయి. అనవరమైన వాటికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వకండి. స్థిరమైన ఫలితాల కోసం పునాదులు వేస్తారు. ఖర్చులను నియంత్రించండి. శ్రీవేంకటేశ్వరస్వామి ఆరాధన శుభప్రదం.



సింహరాశి ఫలితములు

ఆదాయం - 2	వ్యయం - 14	రాజపూజ్యం - 2	అవమానం - 2

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం: గురువు 2,5,7,9, 11రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు, కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్థంలో గురు బలం 25% కలదు. ద్వితీయార్థంలో కేతు బలం 25% కలదు. మొత్తం 50% సింహరాశి వారికి శుభఫలితం కలదు.

శుభయోగం : సింహరాశి వారికి 2 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. గురువు ప్రథమార్థంలో యోగిస్తున్నారు. కేతువు ద్వితీయార్థంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - ద్వితీయంలో ఉన్నందున ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. మంచి పనులు చేయడం ద్వారా కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కీలక విషయాల్లో పెద్దలను కలుస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. సౌభాగ్యం, ధనలాభం.

కేతువు : 18-8-2017 నుండి కేతువు - షష్ఠంలో ఉండుటచే ధైర్యంగా వ్యవహరిస్తారు. శత్రువులు ఓడిపోతారు. శుభం జరుగుతుంది. భూలాభములు చేకూరుతాయి.

దోషకాలం :

గురువు : 12-9-2017 నుండి గురువు – తృతీయంలో ఉన్నందున మాట విలువను కాపాడుకోవాలి. బంధువులతో జాగ్రత్త. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో కష్టిస్తే కానీ సానుకూల పరిస్థితులు కనపడవు. అనుకున్నవి అనుకున్నట్లుగా జరగలేదని కుంగిపోకండి. ఆర్థిక సమస్యలతో జాగ్రత్త. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని – చతుర్థంలో ఉన్నందున వాతం లాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఆహార నియమం పాటించండి. పనులు ఆలస్యమవుతాయి. మనస్తాపం సూచితం కాబట్టి ఆలోచించి వ్యవహరించాలి. స్థానచలనం సూచితం. శని ధ్యానశ్లోకం చదువుకోవాలి. 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని – పంచమంలో ఉన్నందున పనులు ఆలస్యమవుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. కష్టాలు ఎదురౌతాయి. శని ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 18-8-2017 వరకు రాహువు – జన్మంలో ఉన్నందున విదేశీ ప్రయాణాలు చేస్తారు. ఓర్పు అవసరం. మాట విలువను కాపాడుకోవాలి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి. 18-8-2017 నుండి రాహువు – వ్యయంలో ఉండుటచే చేపట్టే పనులు ఆలస్యంగా పూర్తవుతాయి. కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. విదేశీ ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు – సప్తమంలో ఉన్నాడు. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : మధ్యమ ఫలితాలున్నాయి. చేపట్టిన కార్యాలు దైవబలంతో పూర్తిచేస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. భవిష్యత్ ప్రణాళికలు రచించడానికి ఇది సరైన సమయం. నూతన వస్తువులు కొనుగోలుచేస్తారు. అనవసర ఖర్చులను అదుపు చేయండి. శ్రమ అధికమౌతుంది. మనస్సును స్థిరంగా ఉంచుకోవాలి. మనోబలం పెరగడానికై ఆంజనేయ ఆరాధన చేయాలి.

మే : మొదలు పెట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ఉత్సాహంగా పనిచేయాల్సిన సమయమిది. ఆర్థిక ప్రణాళికలతో సంపాదనలో స్థిరత్వం వస్తుంది. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయంపై పెద్దలను కలుస్తారు. ఫలితం అనుకూలంగా ఉంటుంది. మాట విలువను కాపాడుకోవాలి. శత్రువర్గం పెరుగుతుంది. నిరుత్సాహం చెందవద్దు. గోవింద నామాలు చదివితే మంచి జరుగుతుంది.

జూన్ : రెట్టించిన ఉత్సాహంతో పనులను పూర్తి చేస్తారు. దైవబలం రక్షిస్తుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. కుటుంబంలో ఆనందం నెలకొంటుంది. సంతోషకరమైన వార్తను వింటారు. శ్రమతో కూడిన విజయాలను అందుకుంటారు. కీర్తి పెరుగుతుంది. లక్ష్మీ కటాక్షం ఉంది. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. చెడుసావాసాలు చేయకండి. విరోధులు తప్పుదోవ పట్టిస్తారు జాగ్రత్త. మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అకాలభోజనం వల్ల అనారోగ్య సమస్యలు ఇబ్బందిపెడతాయి. ఆదిత్య హృదయ పారాయణ శ్రేయస్సునిస్తుంది.

జులై : మీలోని సృజనాత్మకత పెద్దలని ఆకర్షిస్తుంది. అనుకున్న పని నెరవేరుతుంది. ఫలితాలు స్థిరంగా ఉంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. కుటుంబ సభ్యులకు మంచి జరుగుతుంది. వస్త్రలాభం, ధన, ధాన్యలాభాలు కలవు. యశస్సు, మనోల్లాసం, ధర్మసిద్ధి కలుగుతాయి. సత్సాంగత్యం ఏర్పడుతుంది. ఇష్టదైవప్రార్థన వల్ల మేలు జరుగుతుంది.

ఆగష్టు : మీమీ రంగాల్లో పట్టుదలను వదలకుండా పోరాడాల్సిన సమయమిది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందుకుసాగాలి. నలుగురిలో మంచిపేరును సంపాదిస్తారు. కుటుంబసభ్యుల సలహాలను పెడచెవిన పెట్టరాదు. నూతన వస్తు,వస్త్ర ప్రాప్తి కలదు. బలమైన ఆహారం మరియు సమయానికి తగిన విశ్రాంతి అవసరమవుతాయి. చిరునవ్వుతో అనేక సమస్యలు దూరమవుతాయని గుర్తించాలి. శ్రీరామ నామాన్ని జపించాలి.

సెప్టెంబరు : సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే మేలైన ఫలితాలు సొంతమవుతాయి. మొహమాటం వల్ల సమస్యలు ఎదురౌతాయి. ప్రతి విషయంలోనూ ఆచి తూచి వ్యవహరించాలి. మనోబలంతో ముందుకు వెళితే పనులయందు ఆటంకాలు ఎదురైనా అంతిమ విజయం మీదే. ఖర్చులు అదుపు తప్పకుండా జాగ్రత్త పడాలి. మీ ప్రమేయం లేకుండానే మీమీద నింద పడుతుంది. బంధువులతో అప్రమత్తంగా ఉండాలి. శ్రమ అధికమవుతుంది. గృహరక్షణా విషయంలో భద్రతను పెంచాలి. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. ఆంజనేయస్వామి ఆరాధన శుభప్రదం.

అక్టోబరు : మీ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. పనుల్లో విజయం సాధిస్తారు. ఆనందించే సన్నివేశాలున్నాయి. వస్త్ర, ధాన్యదిలాభాలుంటాయి. మనోధైర్యంతో వ్యవహరించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. విద్య, వినోద సుఖం పొందుతారు. బంధు మిత్రులతో వాగ్వాదాలకు పోకూడదు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. స్థానచలనం సూచితం. సూర్యఆరాధన శుభప్రదం.

నవంబరు : సరికొత్త ఆలోచనలను ఆచరణలో పెడతారు. మీమీ రంగాల్లో భవిష్యత్ ప్రణాళికను రచిస్తారు. శత్రువులపై మీదే విజయం. ఒక వ్యవహారంలో డబ్బు చేతికందుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త పడాలి. నష్టాలను నివారించే దిశగా ఆలోచనలు చేస్తారు. సమయానికి సత్తువ ఉన్న భోజనాన్ని తీసుకోవాలి. మనస్సు చెడును శంకిస్తుంది. ఆర్థిక నియంత్రణ అవసరం. అధికారుల వలన కోపం, అస్థిర బుద్ధివల్ల లేనిపోని ఇబ్బందులు వస్తాయి. సాయి నామస్మరణ వల్ల మేలు జరుగుతుంది.

డిసెంబరు : జీవితం యొక్క అర్థం పరమార్థం రెండూ గోచరిస్తాయి. లక్ష్యాలకు కట్టుబడి పనిచేస్తారు. ధర్మసందేహాలతో కాలాన్ని వృథాచేయకండి. వస్త్ర, ధాన్య, ధన లాభాలుంటాయి. మాతృసౌఖ్యం ఉంది. భోజన సౌఖ్యం కలదు. కుటుంబసభ్యులతో ఆచితూచి వ్యవహరించాలి. మనోవిచారం కలుగకుండా చూచుకోవాలి. ప్రయాణంలో ఆటంకాలు కలుగుతాయి. శివారాధన శుభప్రదం.

జనవరి 2018 : మీమీరంగాల్లో సత్ఫలితాలున్నాయి. కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు సావధానంగా ఆలోచించాలి. అవకాశాలు వచ్చినప్పుడు సంకోచించకుండా ముందడుగు వేయండి. గొప్పవారినుండి ప్రేరణ పొందుతారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అసహనాన్ని దరిచేరనీయకండి. మీ పరిధిలోని అంశాలపైనే దృష్టిపెట్టండి. ఆరోగ్యం సహకరిస్తుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. దుర్గారాధన శుభాన్నిస్తుంది.

ఫిబ్రవరి : సదుద్దేశ్యంతో పనులను ప్రారంభిస్తారు. పనిలో ఏ విధంగా ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు వస్తాయో గ్రహిస్తారు. పూర్వవైభవాన్ని పొందుతారు. వస్త్ర, ధాన్యాది లాభాలుంటాయి. మనోధైర్యం కలిగి ఉంటారు. మొహమాటం వల్ల డబ్బులు ఖర్చవుతాయి. మానసిక ప్రశాంతత పట్ల శ్రద్ధ వహించాలి. ఆంజనేయ ఆరాధన శుభదాయకం.

మార్చి : కొన్ని సంక్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ సాధించాలనే తపన మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. కీలక విషయాల్లో స్థిరంగా వ్యవహరించాలి. ఆవేశానికి లోను కాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. పెద్దలయందు గౌరవ మర్యాదలు కలిగి ఉంటారు. మిమ్మల్ని విరోధించేవారితో జాగ్రత్త. వృథా ప్రయాణాలతో కాలహరణం అవుతుంది. స్థానచలనం జరగవచ్చు. అకాల భోజనం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. నవగ్రహ ధ్యాన శ్లోకాలు చదవాలి.



కన్యారాశి ఫలితములు

ఆదాయం - 5	వ్యయం - 5	రాజపూజ్యం - 5	అవమానం - 2

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం: గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్ధంలో శని బలం 25%, కేతు బలం 25% కలదు. ద్వితీయార్ధంలో గురు బలం25%, రాహు బలం 25% కలదు. మొత్తం 100% కన్యారాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం : కన్యారాశి వారికి 4 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. శని,కేతువులు ప్రథమార్ధంలో యోగిస్తున్నారు. గురు,రాహువులు ద్వితీయార్ధంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

గురువు : 12-9-2017 నుండి గురువు -ద్వితీయంలో ఉన్నందున ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. మంచిపనులు చేయడం ద్వారా కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కీలక విషయాల్లో పెద్దలను కలుస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - తృతీయంలో ఉన్నందున విజయం సాధిస్తారు. చేపట్టే పనులను పట్టుదలతో పూర్తిచేస్తారు. మీ పని తీరుకు ప్రశంసలు లభిస్తాయి. బుద్ధిబలం అనుకూలిస్తుంది. స్వస్థానప్రాప్తి కలదు. మంచి ఆరోగ్యంతో పాటు సుఖ సంతోషాలు లభిస్తాయి.

రాహువు : 18-8-2017 నుండి రాహువు - లాభంలో ఉండుటచే పశులాభం, భోజన సౌఖ్యం ఉంటుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితోపాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు - షష్ఠంలో ఉండుటచే ధైర్యంగా వ్యవహరిస్తారు. శత్రువులు ఓడిపోతారు. శుభం జరుగుతుంది. భూలాభములు చేకూరుతాయి.

దోషకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - జన్మంలో ఉన్నందున వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో శ్రద్ధగా పనిచేయాలి. అధికారులతో జాగ్రత్త. మాట విలువను కాపాడుకోవాలి. లేనిచో గొడవలు వస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - చతుర్థంలో ఉన్నందున వాతం లాంటి అనారోగ్య సమస్యలు రావచ్చు. పనులు ఆలస్యమవుతాయి. ఆలోచించి వ్యవహరించాలి. స్థానచలనం సూచితం. శని ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 18-8-2017 వరకు రాహువు - వ్యయంలో ఉండుటచే చేపట్టే పనులు ఆలస్యంగా పూర్తవుతాయి. కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. విదేశీ ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 నుండి కేతువు - పంచమంలో ఉండుటచే సమయానికి భోజనం చేయరు. సంతానంతో గొడవలు పడకుండా ఓర్పుగా వ్యవహరించండి. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : "కష్టేఫలి" అన్న వాక్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగితే సత్ఫలితాలు సాధిస్తారు. ఆడంబరాలకు పోయి అనవసర ఖర్చులు చేయకండి. వృథా ప్రయాణాలు చేస్తారు. నోటిని అదుపులో పెట్టుకోండి. బంధువులతో పొరపొచ్చాలకు పోకండి. ముఖ్యమైన విషయాల్లో పెద్దలు చెప్పే అనుభవ సూత్రాలు పాటించడంద్వారా మంచి ఫలితాలు వస్తాయి. వేంకటేశ్వర స్వామి ఆరాధన శుభప్రదం.

మే : బాధ్యతాయుతంగా పనిచేస్తే సత్ఫలితాలు అందుకుంటారు. మీ ధర్మాన్ని గ్రహించి పనులు చేయాలి. మిత్రుల వల్ల మేలు జరుగుతుంది. ఖర్చులు పెరుగుతాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు వస్తాయి. రక్తసంబంధీకులతో ఆచి తూచి వ్యవహరించాలి. శ్రమ అధికమవుతుంది. ప్రయాణాల్లో అజాగ్రత్త వద్దు. దత్తాత్రేయ స్వామి ఆరాధన మంచి ఫలితాన్నిస్తుంది.

జూన్ : చేపట్టే పనుల్లో సమర్థతను పెంచాల్సిన సమయమిది. శ్రమకు తెలివితేటల్ని జోడించి విజయాల్ని సాధిస్తారు. ధనలాభం, మనఃసంతోషం కలదు. బంధువులతో గొడవలకు పోరాదు. అనవసర ఖర్చులు పెరుగుతాయి. ఒక సంఘటన తరువాత అయినవారు ఎవరో, కానివారు ఎవరో గుర్తిస్తారు. చెడుసావాసాల వల్ల ఇబ్బందులు ఎదురౌతాయి. స్థానచలనం సూచితం. మానసిక చికాకులు పెరగకుండా జాగ్రత్తపడాలి. దత్తాత్రేయ ఆరాధన శ్రేయస్సునిస్తుంది.

జులై : శ్రమ పెరుగుతుంది. చిత్తశుద్ధితో పని చేసి విజయాన్ని సాధిస్తారు. చేతి దాకా వచ్చిన అవకాశాన్ని చేజారకుండా చూసుకోవాలి. ఉద్యోగంలో స్థాన చలన సూచితం. వ్యాపారంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థికంగా పుంజుకుంటారు. అయినవారి వల్ల సమస్యలు రాకుండా జాగ్రత్తపడాలి. మొహమాటం వల్ల ఇబ్బందులు ఎదురౌతాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. వేంకటేశ్వరస్వామిని ఆరాధిస్తే మంచిది.

ఆగష్టు : ప్రయత్నించిన కార్యాల్లో విజయం సాధిస్తారు. ఇంట్లో శుభకార్యక్రమాలు జరుగుతాయి. ఆచారాలకు పెద్దపీట వేస్తారు. కొందరి ప్రవర్తన కారణంగా ఆటంకాలు ఎదురవుతాయి. చెడు తలంపులు వద్దు. కీలక విషయాల్లో నిపుణులను సంప్రదించడం మంచిది. ఆర్థికపురోగతి కలదు. అప్పులు ఇచ్చే విషయంలో జాగ్రత్త. కలహాలకు తావివ్వరాదు. ఆరోగ్యం సహకరిస్తుంది. శివారాధన ఉత్తమం.

సెప్టెంబరు : అనుకున్న లక్ష్యం సిద్ధిస్తుంది. కీర్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ధనలాభం కలదు. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. శ్రమ అధికమవుతుంది. బంధుమిత్రులతో విభేదాలు రాకుండా వ్యవహరించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో జాగ్రత్త. పై అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. రామనామాన్ని జపించడం శ్రేయోదాయకం.

అక్టోబరు : అభిప్రాయభేదాలు రాకుండా చూసుకోవాలి. అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. బద్ధకం ఆవరిస్తుంది. మొహమాటంతో డబ్బులు ఖర్చు చేయకండి. బంధుమిత్రులతో మాటపట్టింపులకు పోరాదు. చెడు సావాసాలు చేయరాదు. ఆరోగ్యం, పేరుప్రఖ్యాతలు వంటి విషయాల్లో అశ్రద్ధగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదురౌతాయి. విష్ణుసహస్రనామాన్ని పఠించాలి.

నవంబరు : ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆరోగ్యం మిశ్రమంగా ఉంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సుఖసంతోషాలతో గడుపుతారు. ఆర్థికంగా ప్రయోజనాలుంటాయి. అవరోధాల్ని బుద్ధిబలంతో అధిగమించి అనుకున్నది సాధిస్తారు. అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. వివాదాస్పద వ్యక్తులకు దూరంగా ఉండాలి. వినాయకుని ఆరాధన మేలు చేస్తుంది.

డిసెంబరు : అనుకున్న పనులను సకాలంలో పూర్తి చేస్తారు. సంతానాభివృద్ధి కలదు. తల్లి తరుపు బంధువులకు మేలు జరుగుతుంది. మీ బుద్ధిబలంతో సమస్యలను పరిష్కరిస్తారు. సుఖసంతోషాలతో గడుపుతారు. ధనలాభం కలదు. ఆరోగ్యం అన్ని విధాలా సహకరిస్తుంది. కీర్తి, యశస్సు పెరుగుతాయి. అసత్యం పలకరాదు. చెడు సావాసాల వల్ల ఇబ్బందులు వస్తాయి. ఆంజనేయ ప్రార్థన శ్రేయోదాయకం.

జనవరి 2018 : చేపట్టిన పనులను పట్టుదలతో పూర్తిచేయాలి. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆర్థికంగా జాగ్రత్తలు అవసరం. చెడు సావాసాల వల్ల ఇబ్బందులు వస్తాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వివాదాస్పద విషయాల్లో పాల్గొనడం సరికాదు. మనస్సు చెడ్డదారి వైపు మళ్ళుతుంది. అయినవారే ఇబ్బంది పెడతారు. పై అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. ప్రయాణాల్లో జాగ్రత్త వహించాలి. కుటుంబసభ్యులతో మాటపట్టింపులకు పోరాదు. సాయి స్తుతి చేస్తే మంచిది.

ఫిబ్రవరి : మీ సంకల్పం నెరవేరుతుంది. సుఖ సంతోషాలతో గడుపుతారు. ఆర్థికంగా శుభకాలం. ధన, వస్త్ర లాభాలు కలవు. శ్రమ అధికమవుతుంది.ఒత్తిడి అధికమై ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బుద్ధిచాంచల్యం వల్ల సమస్యలు ఎదురవుతాయి. కలహాలకు తావివ్వరాదు. ఆదిత్యస్తుతి శుభప్రదం.

మార్చి : ధర్మమార్గంలో వెళ్తే సత్ఫలితాలను పొందుతారు. కోరికలు నెరవేరుతాయి. కార్యసిద్ధి ఉంది. వస్త్ర, ధాన్యాదిలాభాలు కలవు. ఆరోగ్యపరంగా శుభకాలం. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో విభేదాలు రాకుండా జాగ్రత్తపడండి. కొందరు అదేపనిగా మిమ్మల్ని విమర్శిస్తారు. శ్రమ అధికమవుతుంది. లక్ష్మీ ధ్యానం శ్రేయోదాయకం.



తులారాశి ఫలితములు

ఆదాయం - 2	వ్యయం - 8	రాజపూజ్యం - 1	అవమానం - 5

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు, కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్ధంలో రాహు బలం 25% కలదు. ద్వితీయార్ధంలో శని బలం 25% కలదు. మొత్తం 50% తులారాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం : తులారాశి వారికి 2 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. రాహువు ప్రథమార్ధంలో యోగిస్తున్నారు. శని ద్వితీయార్ధంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

శని : 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - తృతీయంలో ఉన్నందున విజయం సాధిస్తారు. చేపట్టే పనులను పట్టుదలతో పూర్తిచేస్తారు. బుద్ధిబలం అనుకూలిస్తుంది. స్వస్థానప్రాప్తి ఉంది. మంచి ఆరోగ్యంతో పాటు సుఖ సంతోషాలు లభిస్తాయి.

రాహువు : 18-8-2017 వరకు రాహువు - లాభంలో ఉండుటచే పశులాభం, భోజన సౌఖ్యం ఉంటుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితోపాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి. 18-8-2017 నుండి రాహువు - దశమంలో ఉండుటచే చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం, సంతోషం ఉంటాయి. శరీరబలం పెరుగుతుంది. సర్వత్రా సుఖం లభిస్తుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితో పాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి.

దోషకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - వ్యయంలో ఉన్నందున శుభకార్యముల వల్ల ధనవ్యయం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులు కూడా ఉంటాయి. 12-9-2017 నుండి గురువు - జన్మంలో ఉన్నందున వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో శ్రద్ధగా పనిచేయాలి. లేనిచో ఇబ్బందులు, ఆటంకాలు, అవమానాలు ఎదురౌతాయి. అధికారులతో జాగ్రత్త. మాట విలువను కాపాడుకోవాలి. లేనిచో గొడవలు వస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 వరకు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - ద్వితీయంలో ఉన్నందున ఏలినాటి శనిదోషం ఉంది. చెడుపనులకు దూరంగా ఉండాలి. ఆలోచించి మాట్లాడాలి. పనులను ఒకటికి రెండుసార్లు ఆలోచించి ఆరంభించండి. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. శని ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు - పంచమంలో ఉండుటచే సమయానికి భోజనం చేయరు. సంతానంతో గొడవలు పడకుండా ఓర్పుగా వ్యవహరించండి. 18-8-2017 నుండి కేతువు - చతుర్థంలో ఉండుటచే బుద్ధి స్థిరంగా ఉండదు. పనుల్లో ఆటంకాలు వస్తాయి. భయం, వాతరోగ సమస్యలు వస్తాయి. అకాలభోజనం, త్రిప్పట తప్పవు. సంతానంతో గొడవలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : చేపట్టిన పనులు నిదానంగా పూర్తవుతాయి. వత్తిడి పెరుగుతుంది. మీ స్వశక్తిని నమ్ముకుని ముందుకు సాగితే ఇబ్బందులుండవు. ఎవ్వరిమీదా ఆధారపడకండి. బంధుమిత్రులను కలుస్తారు. మాటవిలువను కాపాడుకోవాలి. శత్రు వర్గం వారితో జాగ్రత్త. చెడుస్నేహాలు తగ్గించుకోండి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. దూర ప్రయాణాల్లో ముందుచూపు అవసరం. శ్రీరామ నామాన్ని జపించడం వల్ల మేలు జరుగుతుంది.

మే : మధ్యమ ఫలితాలున్నాయి. ఆత్మవిశ్వాసంతో పనులను పూర్తి చేస్తారు. కీలక వ్యవహారాల్లో తోటి వారి సలహాలు మేలుచేస్తాయి. వ్యాపార విషయాల్లో సొంత నిర్ణయాలు పనిచేయవు. ఏపని చేసినా కుటుంబసభ్యులకు చెప్పి చేయడం ఉత్తమం. ఎవ్వరితోనూ విభేదించకండి. ఆదాయం కంటే వ్యయం పెరగకుండా చూచుకోవాలి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. శ్రీలలితా దేవి నామస్మరణ ఉత్తమం.

జూన్ : అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. మీమీ రంగాల్లో సంపూర్ణ ఆత్మబలంతో ముందుకుసాగాలి. పై అధికారులతో నమ్రతగా వ్యవహరించాలి. చక్కటి ఆర్థిక ప్రణాళికలతో శుభం చేకూరుతుంది. చేయని తప్పుకు నింద పడాల్సివస్తుంది. కలహ సూచన. ఒక వార్త మనస్తాపానికి గురిచేస్తుంది. శత్రువులతో జాగ్రత్త. అనవసర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. నవగ్రహ సందర్శనం శుభాన్నిస్తుంది.

జులై : పట్టుదలతో పని చేస్తే విజయం వరిస్తుంది. మంచి ఆలోచనా సారమే అదృష్టప్రాప్తి అని గుర్తిస్తారు. సంతోషాన్నిచ్చే సంఘటనలు చోటుచేసుకుంటాయి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. ఒక ముఖ్యమైన విషయమై పెద్దలను కలుస్తారు. స్థాన చలనం సూచితం. గిట్టని వారితో మితభాషణం అవసరం. అప్పుల వల్ల వత్తిడి పెరగకుండా చూచుకోవాలి. మన ప్రక్కనే ఉండి ఆరోపణలు చేసేవారున్నారు, తెలివిగా వ్యవహరిస్తే సరిపోతుంది. లలితా సహస్ర నామ పారాయణ శుభప్రదం.

ఆగష్టు : చిత్తశుద్ధితో పనిచేసి చేపట్టిన కార్యములందు విజయం సాధిస్తారు. సుఖ సౌఖ్యాలతో సంతోషంగా ఉంటారు. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. ఆహార నియమాలను పాటిస్తే ఆరోగ్యం బాగుంటుంది. అనూహ్యమైన ఆర్థిక ప్రయోజనాలున్నాయి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. స్థానచలనం సూచితం. అనవసర ఖర్చులు పెరుగుతాయి. మనోవిచారం కలగకుండా చూసుకోవాలి. శివారాధన వల్ల శుభఫలితాలను అందుకుంటారు.

సెప్టెంబరు : తలపెట్టిన కార్యం ఆత్మస్థైర్యంతో పూర్తిచేస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. వంశాచారాన్ని గౌరవిస్తారు. ధనలాభం కలుగుతుంది. ఖర్చులు అదుపుతప్పకుండా జాగ్రత్తపడాలి. భోజన సౌఖ్యం కలదు. సంతోషంగా ఉంటారు. మీరంటే గిట్టని వారు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారు. కలహాలకు తావివ్వకండి. శ్రీవేంకటేశ్వరస్వామి సందర్శనం మేలుచేస్తుంది.

అక్టోబరు : మీమీ రంగాల్లో న్యాయబద్ధంగా వ్యవహరిస్తూ సత్ఫలితాలు సాధిస్తారు. విజయప్రాప్తి కలదు. కీర్తి పెరుగుతుంది. ఆర్థిక లాభాలు కలవు. ఆదాయానికి మించిన ఖర్చులు లేకుండా చూసుకోవాలి. భోజన సౌఖ్యం కలదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. శ్రమ అధికమవుతుంది. ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆరాధన శుభాన్నిస్తుంది.

నవంబరు : మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. పనిలో నిబద్ధత అవసరం. ఒంటరి పోరాటం చేయవలసివస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ఖర్చులు అదుపులో ఉంచుకోవాలి. బంధువుల వల్ల సమస్యలు రావచ్చు. ఇబ్బంది పెట్టేవారున్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. మనస్సు చెడును శంకిస్తుంది. నారాయణ అష్టాక్షరీ జపం చేస్తే శుభం చేకూరుతుంది.

డిసెంబరు : ధర్మబద్ధంగా వ్యవహరిస్తే విజయం మీ సొంతం. నిందించినవారే కీర్తిస్తారు. అభివృద్ధికి అడ్డుపడేవాళ్ళున్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం సహకరిస్తుంది. తగినంత విశ్రాంతి అవసరం. వ్యాపారంలో నష్టపోకుండా జాగ్రత్త వహించాలి. అవసరానికి మించి ఖర్చులుంటాయి. అధికారుల కోపానికి గురవకుండా, ఓర్పుగా వ్యవహరించండి. సాయినామాన్ని స్మరించుకోవాలి.

జనవరి 2018 : తెలివిగా వ్యవహరించి సకాలంలో పనులు పూర్తిచేస్తారు. సంతోషాన్నిచ్చే సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆదాయమార్గాలను పెంచుకుంటారు. నమ్మకస్తుల సలహాలతో వ్యాపారంలో ఆర్థిక లాభాలు అందుకుంటారు. పుత్రసౌఖ్యం కలదు. కుటుంబ సభ్యులతో సఖ్యతతో మెలగండి. మిమ్మల్ని ప్రభావితం చేసేవారితో పరిచయం ఏర్పడుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. శివపార్వతుల ఆరాధన వల్ల సత్ఫలితాలు అందుకుంటారు.

ఫిబ్రవరి : బుద్ధిబలంతో క్రమ క్రమంగా అభివృద్ధిని సాధిస్తారు. అద్భుతమైన విజయాలను పొందుతారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. తల్లి తరపు బంధువుల సహకారం లభిస్తుంది. పై అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. కోపానికి గురవకుండా, ఓర్పుగా వ్యవహరించండి. అనవసర విషయాల్లో తలదూర్చరాదు. బంధుమిత్రులతో అప్రమత్తంగా వ్యవహరించండి. సుబ్రహ్మణ్య స్తోత్రాన్ని చదువుకోవాలి.

మార్చి : మొదలు పెట్టిన పనులను పూర్తిచేసేవరకూ పట్టుదల వదలకండి. భోజన సౌఖ్యం కలదు. ధాన్య, ధనలాభాలు ఉన్నాయి. వృథా వ్యయాన్ని తగ్గించండి. చంచల స్వభావంతో సమస్యలు పెరుగుతాయి. కొన్ని వ్యవహారాలు చివరి దాకా ఊరించి ఇబ్బంది పెడతాయి. విరోధాలకు దూరంగా ఉండాలి. అనవసరంగా భయాందోళనలకు గురవుతారు. పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి. సూర్యుడిని పూజించండి.



వృశ్చికరాశి ఫలితములు

ఆదాయం - 8	వ్యయం - 14	రాజపూజ్యం - 4	అవమానం - 5

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం: గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

సంవత్సర గోచార ఫలితాలు : ప్రథమార్ధంలో గురు బలం 25%, రాహుబలం 25% కలదు. ద్వితీయార్ధంలో కేతు బలం 25% కలదు. మొత్తం 75% వృశ్చికరాశివారికి శుభఫలితం కలదు.

శుభయోగం : వృశ్చికరాశి వారికి 3 గ్రహాలు శుభాన్నిస్తున్నాయి. గురు, రాహువులు ప్రథమార్ధంలో యోగిస్తున్నారు. కేతువు ద్వితీయార్ధంలో యోగిస్తున్నారు.

శుభకాలం :

గురువు : 12-9-2017 వరకు గురువు - లాభంలో ఉన్నందున గత కొంతకాలంగా పరిష్కారం కాని కొన్ని పనులు వెంటనే పరిష్కారమవుతాయి. కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు, మీ పని తీరుకు ప్రశంసలు లభిస్తాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు. ఆరోగ్యం బాగుంటుంది. అన్నిటా మీదే విజయం. మంత్రసిద్ధి కలుగుతుంది. సుఖశాంతులతో బాటు భోగాలు అనుభవిస్తారు.

రాహువు : 18-8-2017 వరకు రాహువు - దశమంలో ఉండుటచే చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం, సంతోషం ఉంటాయి. శరీరబలం పెరుగుతుంది. సర్వత్రా సుఖం లభిస్తుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితో పాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి.

కేతువు : 18-8-2017 నుండి కేతువు - తృతీయంలో ఉండటంవల్ల ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనలాభం కలుగుతుంది. కీర్తి పెరుగుతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరులతో అనుకూలంగా ఉండాలి.

దోషకాలం :

గురువు : 12-9-2017 నుండి గురువు - వ్యయంలో ఉన్నందున ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. శుభకార్యాలవల్ల ధనవ్యయం అధికమవుతుంది. స్థాన చలన సూచితం. ఆర్థిక ఇబ్బందులు కలవు. పశు నష్టం. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 26-1-2017 వరకు మరియు 21-6-2017 నుండి 26-10-2017 వరకు శని - జన్మంలో ఉన్నందున ఏలినాటి శనిదోషం ఉంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. అపకీర్తి రాకుండా వ్యవహరించండి. ఆలోచనలో స్పష్టత అవసరం. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థికంగా నియంత్రణ అవసరం. 26-1-2017 నుండి 21-6-2017 మరియు 26-10-2017 నుండి శని - ద్వితీయంలో ఉన్నందున ఏలినాటి శని దోషం ఉంది. చెడ్డపనులకు దూరంగా ఉండాలి. ఆలోచించి మాట్లాడాలి. పనులను ఒకటికి రెండుసార్లు ఆలోచించి మొదలుపెట్టండి. మానసిక విచారానికి లోనుకారాదు. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. శని ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : 18-8-2017 నుండి రాహువు - నవమంలో ఉన్నందున చేపట్టే పనులు నిదానంగా పూర్తవుతాయి. ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

కేతువు : 18-8-2017 వరకు కేతువు - చతుర్థంలో ఉండుటచే బుద్ధి స్థిరంగా ఉండదు. పనుల్లో ఆటంకాలు వస్తాయి. భయం, వాతరోగ సమస్యలు వస్తాయి. అకాలభోజనం, త్రిప్పట తప్పవు. సంతానంతో గొడవలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు :

ఏప్రిల్ : నిర్మలమైన మనస్సుతో మంచి పనులకు శ్రీకారం చుడతారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విజయాలు సాధిస్తారు. ఆలోచనలే పెట్టుబడిగా లాభాలను అందుకుంటారు. ఒక ముఖ్యమైన విషయమై పెద్దలను కలుస్తారు. ఫలితం అనుకూలంగా వస్తుంది. సంతోషాన్నిచ్చే సంఘటనలు చోటు చేసుకుంటాయి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. కొందరు ప్రక్కనే ఉండి ఇబ్బంది పెట్టేవారున్నారు. కలహాలకు దూరంగా ఉండండి. ఆవేశపడరాదు. నిదానంగా వ్యవహరించండి. సుబ్రహ్మణ్య స్వామి వారి సందర్శనం వల్ల మంచి జరుగుతుంది.

మే : మంచి కాలం. మీరు అనుకున్న పనిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. వస్త్ర, ధాన్య లాభాలు ఉంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. మనోధైర్యం కలిగి ఉంటారు. విద్యార్థులు విద్యలో రాణిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల వల్ల శ్రమ అధికమౌతుంది. మనోవిచారం కలిగించే సంఘటనలకు దూరంగా ఉండాలి. శ్రీ విష్ణు ఆలయ సందర్శనం శ్రేయోదాయకం.

జూన్ : వృత్తి ఉద్యోగాలో శ్రద్ధతో పనిచేయాలి. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలతో శుభఫలితాలున్నాయి. బంధు మిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయమై పై అధికారులను కలుస్తారు. ఫలితం అనుకూలంగా వస్తుంది. ఆర్థిక పరంగా అనుకూలత ఉంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కొందరి ప్రవర్తన మీకు ఇబ్బంది కలిగిస్తుంది. సమయం వృథా చేయకండి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. శివారాధన శుభప్రదం.

జులై : అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతాయి. తెలివిగా వ్యవహరించి ఆటంకాలను ఎదుర్కోవాలి. అనవసర ప్రయాణాలతో సమయం వృథా చేసుకోకండి. ఒక విషయంలో మనస్తాపం చెందుతారు. మనల్ని ఇబ్బంది పెట్టేవారు మన చుట్టూనే ఉంటారు. ఋణబాధలు పెరగకుండా చూసుకోవాలి. భయాందోళనలకు గురవకుండా జాగ్రత్త పడాలి. ఆంజనేయస్వామిని స్మరించండి.

ఆగష్టు : అనుకున్న పనులు త్వరగా పూర్తవుతాయి. నూతన ప్రయత్నాలు సిద్ధిస్తాయి. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. ధైర్యంగా వ్యవహరించి పెద్దల మెప్పును పొందుతారు. బంధుప్రీతి పెరుగుతుంది. ఆర్థికంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. కువిమర్శలను పట్టించుకోరాదు. కుటుంబ వాతావరణం సహకరిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. దుర్గామాతను కొలవండి.

సెప్టెంబరు : చిత్తశుద్ధితో కార్యములయందు విజయం సాధిస్తారు. ధర్మకార్యాచరణతో యశస్సు పెరుగుతుంది. ధనలాభం పరిపూర్ణంగా ఉంది. సుఖసౌఖ్యాలతో సంతోషంగా గడుపుతారు. ఆత్మీయుల సలహాలు ప్రశాంతతను ఇస్తాయి. కుటుంబసభ్యులతో సఖ్యతగా మెలగాలి. చిన్న చిన్న ఆటంకాలు ఎదురైనా తెలివిగా పరిష్కరిస్తారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. గణపతి ఆరాధన శ్రేయోదాయకం.

అక్టోబరు : ఉత్సాహంతో పనిచేసి తలపెట్టిన కార్యాల్లో విజయం సాధిస్తారు. ఆర్థికంగా శుభఫలితాలున్నాయి. ఆచారాలకి పెద్దపీట వేస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మీయులతో ఆనందంగా గడుపుతారు. కొందరు అదేపనిగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తారు. కలహాలకు తావివ్వకండి. స్థానచలన సూచన. సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని సందర్శించండి.


నవంబరు : తలపెట్టిన కార్యాన్ని పూర్తిచేస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. ఆదాయ మార్గాలను పెంచుకుంటారు. మితంగా ఖర్చుచేయాలి. భోజన సౌఖ్యంకలదు. ఆరోగ్యం సహకరిస్తుంది. శ్రమ అధికమవుతుంది. కుటుంబసభ్యులతో ప్రేమగా మెలగాలి. మొహమాటం వల్ల సమస్యలు వస్తాయి. ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి. సాయి నామాన్ని స్మరించండి.

డిసెంబరు : అద్భుతమైన విజయాలను పొందుతారు. ధనలాభం ఉంది. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది. అనవసర ప్రయాణాలు చేస్తారు. సమయానికి ఆహార విశ్రాంతులు తీసుకోవాలి. బంధువులతో అప్రమత్తంగా ఉండాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆరాధన శ్రేయోదాయకం.

14	29	22	19	17	19	21	20	27	28	26	19	10	20	14	22	16	28
27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
20	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	16	19	27	27
18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
11	26	11	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
25	11	16	15	20	26	22	16	8	12	13	27	18	18	12	18	20	12
25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
16	25	16	18	27	13	15	28	29	26	25	16	10	14	14	18	29	27
19	36	17	19	36	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
23	8	17	28	27	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	9	21	21
27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	11	11	17	25	27
11	26	19	18	18	19	27	28	34	24	23	8	15	22	29	32	23	32
20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
19	28	21	21	27	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
3	19	12	19	20	22	24	22	31	29	29	14	6	16	21	33	28	34
13	11	5	12	27	22	27	30	21	19	22	22	14	16	18	29	33	28

శూద్రులకు యోని పొంతనము శుభ యుక్తమై ఉండి 10 గుణములకు పైన వచ్చిన వివాహమునకు శుభము.

తారాబలమును చూచుట

శ్లో ॥ **జన్మ నక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే ।**
నవసంఖ్యాహృతంభాగం నవతారాః ప్రకీర్తితా ॥
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ ।
విపచ్చ కార్యనాశాయ క్షేమం క్షేమకృతేభవేత్ ॥
ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే । నై ధనం
విధనే ఉపిప్యాన్మిత్రం చ సుఖసంపది ।
పరమమైత్రం సుఖే వింద్యాత్తారాబలమితి క్రమాత్ ।

తారాబలము : జన్మనక్షత్రము, (లేక నామనక్షత్రము) మొదలు దిన నక్షత్రమువరకు ఎంచి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలిన సంఖ్య ౧ జన్మతార, ౨ సంపత్తార, ౩ విపత్తార, ౪ క్షేమతార, ౫ ప్రత్యక్తార, ౬ సాధనతార, ౭ నైధనతార, ౮ మిత్రతార, ౯ పరమ మైత్రతార.

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతారవలన దేహనాశమును, సంపత్తారవలన సంపదయును విపత్తారవలన, కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్రతారవలన సుఖ సంపద్వృద్ధియు, పరమ మైత్రతార వలన దేహసౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్ – క్షేమ – సాధన – మిత్ర – పరమమైత్రములు ॥

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము – విపత్తారకు గుడము – ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహిత కాంచనము, అశుభ తారల యందు మిక్కిలి క్రూరకాలము – జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు ౧ పాదము, ప్రత్యక్తారయందు ౪ పాదము, నైధనతారయందు ౨ పాదము.

శ్లో ॥ **ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।**
తృతీయే పంచమంత్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా ॥ పరిగణనమున 1 – పర్యాయము జన్మతారయు, 2 – వ పర్యాయము విపత్తారయు, 3 – వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరానేరవు.

చంద్రబలమును చూచుట

చంద్రబలము ॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు ౧ - ౩ - ౬- ౭- ౧౦ - ౧౧ రాశులయందు చంద్రుడు శుభుడు. ౨- ౪- ౫- ౮- ౧- ౨ రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున ౨౫ రాశులయందును, కృష్ణపక్షమున ౪- ౮- ౧- ౨ రాశులయందు శుభుడు.

1. **వివాహమునకు తగిన వయస్సు :** పురుషునకు 21వ సం॥ నుండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సం॥ నుండి సరి సంవత్సరములందునా వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినవి.
2. **వధూవరులకు చూడవలసిన నాడీకూటమి :** అశ్విని మొదలు మూడు వ్రేళ్ళయందు మూడేసి చొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలిపైకి రారాదు. వచ్చినచో అశుభమందురు.
3. **రాశికూటమి :** వధువు జన్మరాశి మొదలు – వరుని జన్మరాశి వరకు గణించగా – వరుని రాశి 7వ దైన శుభము. వధూవరుల రాశులు రెండూ ఒకటే అయిన శుభము. వధువురాశికి వరుని రాశి 3, 4, 5, 10, 11 యగుట–వరుని రాశికి వధువురాశి 3, 4, 9, 10, 11 యగుట శుభము.
4. **గ్రహమైత్రి :** వధూవరుల జన్మనాశాధిపతులు ఒకరే అయినను, మిత్ర అధిమిత్రసములైనను శుభము. శత్రువులైన అశుభము.
5. **స్త్రీ దీర్ఘకూటము :** వధువు నక్షత్రము నుండి 27 నక్షత్రములను 3 నవకముల క్రింద తొమ్మిదేసి చొప్పున వేసుకొనవలెను. అందు వరుని నక్షత్రము మొదటి నవకములో పడినచో కలహము. రెండవ నవకమందైన సామాన్యము. 3వ నవకమైన శుభము. వధువు నక్షత్రమునకు వరుని నక్షత్రము 13 నక్షత్రములపైన ఉన్నచో శుభమేనని కొందరు చెప్పియున్నారు.
6. **గణకూటము :** అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి – ఇవి దేవ గణములు. భరణి, రోహిణి, ఆరుద్ర, పుబ్బ, ఉత్తర, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర – ఇవి మనుష్య గణములు. కృత్తిక, ఆశ్రేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం – ఇవి రాక్షసగణములు. వధూవరుల నక్షత్రములు ఒకే గణమందుండినచో మంచిది. వరుని నక్షత్రము దేవగణము, వధువు తార మానవ గణమైనను మంచిదే. వధువుతార రాక్షసగణమై వరుని తార ఇతర గణములందున్నచో ఆ సంసారము కష్టతరము.

   ఈ పొంతనములు మేనరికము విషయములో చూడనక్కరలేదు.
7. **త్రిజ్యేష్ఠ :** వివాహమున వధూవరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా – వధూవరులిరువురకు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠమాసముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై – ఒకరు జ్యేష్ఠలేనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై, ఇరువురును జ్యేష్ఠ జన్ములైన అదియు త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై, జ్యేష్ఠ మాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని – త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదిలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీ పురుష సంతానములలో తొలిసారిగా లెక్కించవలెను. వీరికన్న ముందరి వారు ఎవరైనను మృతులైనచో – బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.
8. **పెండ్లి ముహూర్తమునకు కుజాష్టమ దోషం :** వధూవరులిరువురకు కుజదోషమున్న శుభమే గాని – వివాహ ముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్తం నిషిద్ధం.

9. **సగ్రహ చంద్ర దోషము :** చంద్రుడితర గ్రహములు వేనితోనూ కల్సియుండరాదు. ఏలననగా – ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దరిద్రము, కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురు సంయోగమున ధననష్టాదులు, శుక్రసంపర్కంవల్ల భార్యా విరోధము – ఎడబాటు, శనితో కలయికవలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటీ కలవకుండునట్లు చూడవలెను.

10. **జామిత్రస్థానం :** ముహూర్త లగ్నమునకు సప్తమ స్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

11. **పాప షడ్వర్గు :** లగ్న, హూర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు – శుభగ్రహయుతులైగాని – శుభస్థానములందుగాని యుండవలెను. పాపస్పర్శ మహాదోషము.

12. **రిః ఫచంద్ర దోషం :** వివాహ ముహూర్త లగ్నమునకు 1-6-8-12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరుపు చేయును.

13. **శుభతిథులు :** ఉభయపక్షములందలి 2, 3, 7, 10 తిథులును, శుక్ల 11, 12, 13, 15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు. ఉభయ పక్షములలోని 4, 6 తిథులు – శుక్ల 8, 9 తిథులు రెండవ మతము.

14. **శుభవారములు :** బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. తప్పని సరియైనప్పుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడుచున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము. సోమవారము పునర్వివాహప్రదము. కావున సోమ, మంగళ వారములలో పెండ్లి తలపెట్టరాదు.

ఆదివారాదిగా వార కార్యములు

ఆదివారము : మంత్రోపదేశములకు, ఉల్లి, మిర్చి, పొగాకు వంటి తోటలు వేయుటకు, డాక్టర్లను సంప్రదించుటకు, ఔషధములు సేవించుటకు, రవిరత్నమైన కెంపుటుంగరమును ధరించుటకు, ఉత్తరదిక్కు ప్రయాణమునకు, ప్రభుత్వ సంబంధ వ్యక్తులను కలిసికొనుటకు.

సోమవారము : వెండి వస్తువులను ఉపయోగించుట లేదా కొనుట, నీటి సంబంధ కార్యములు ప్రారంభించుటకు, ముత్యమున్న వుంగరమును ధరించుటకు, తెల్లని వస్తు – వస్త్రాభరణములు ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణమునకు.

మంగళవారము : ధైర్యసాహస కార్య ప్రయత్నములకు, కోర్టు, రెవెన్యూ వంటి వ్యవహారములు నడుపుటకు, యుద్ధ విద్యలు, నృత్యవిద్యలు అభ్యసించుటకు, రక్షణశాఖ యందు చేరుటకు, పగడపు ఉంగరమును ధరించుటకు, తూర్పు దిక్కు ప్రయాణమునకు.

బుధవారము : నూతన వ్యాపార వ్యవహార ప్రయత్నములకు, వ్యాకరణ సంబంధ విద్యాప్రవేశములకు, జ్యోతిష విద్యారంభమునకు, గణితశాస్త్రము నేర్చుకొనుటకు, సంగీత చిత్ర, కళారంభమునకు, పచ్చ పొదిగిన ఉంగరమును ధరించుటకు, పడమర దిక్కుగా ప్రయాణము చేయుటకు.

గురువారము : అక్షరాభ్యాసమునకు నూతన విద్యా ప్రవేశమునకు, దైవ సంబంధ యజ్ఞయాగాది క్రతువులు జరుపుటకు, తీర్థయాత్రలు చేయుటకు, దేవతా, గురు పూజలకు, పుష్యరాగమున్న ఉంగరమును ధరించుటకు, పడమర దిక్కు ప్రయాణమునకు.

శుక్రవారము : నూతన వస్తు – వస్త్రాభరణములను ధరించుటకు మరియు స్త్రీ పురుష సంబంధ శృంగార కార్యములకు, రాజకీయ రంగ ప్రవేశమునకు, కావ్య, నాటక రచనా వ్యాసంగములకు, కళాసంబంధ కార్య ప్రయత్నములకు, వజ్రపుటుంగరమును ధరించుటకు ఉత్తరదిక్కు ప్రయాణమునకు.

శనివారము : లోహ సంబంధ పనులకు, ఆయుధ నిర్మాణములు వంటివి చేయుటకు, శనిదోష పూజా కార్యక్రమములు నిర్వహించుటకు, నీలపుటుంగరమును ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణమునకు.

ఏల్నాటి శని ప్రభావము



జన్మరాశికి - 12, 1, 2 రాశులలో శని సంచరించుటనే ఏల్నాటి శని యందురు. ఒక్కొక్కరాశిలో 2 $\frac{1}{2}$ సం॥రముల చొప్పున మొత్తం 7 $\frac{1}{2}$ సం॥రములు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలిన దేమైనా వుంటే అది కూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతి భ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికి రాగానే - ఎనలేని ఆశలు కల్పించును. కాని నిందలుపడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా క్రుంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వ శుభములూ కలిగించును. 12, 1, 2 రాశులలో శని సంచారమిట్లుండును.

	సం॥	నె	రో	
1.	0	3	10	ముఖమునందు - హాని, పీడ
2.	1	1	00	దక్షిణభుజము - జయం, లాభం
3.	1	8	10	పాదములు - త్రిప్పట, బెంగ, అశాంతి
4.	1	4	20	హృదయస్థానం - ధనప్రాప్తి, గౌరవం
5.	1	1	10	వామభుజం - రోగము, దుఃఖము
6.	0	10	00	శిరోభాగం - సంతోషం, లాభం
7.	0	6	20	కన్నులు - మర్యాద, మన్నన, సంతోషం
8.	0	6	20	గుదము - గొప్ప దుఃఖం, మానహాని
	7	6	00	

మొత్తంమీద శని సంచారవేళ 'గురుబలం' కొంత ఉపయుక్తమౌతుంది. ఏది యేమైనా ఈ 7 $\frac{1}{2}$ సంవత్సరాలు, శనిస్తోత్రం, జపం, దాన, ధ్యాన - శాంత్యాదులు, మృత్యుంజయ మంత్రజపం చేయాలి. శని పీడా పరిహారార్థమై తూ ॥ గో ॥ జిల్లా - కొత్త పేట తాలూకా - 'మందపల్లి' గ్రామమందు వెలసియున్న శ్రీ శనీశ్వరస్వామి వారికి తైలాభిషేకము, హోమాదులు జరుపుట శ్రేయస్కరం.

మరీ చిక్కులు పడేవారు తంత్ర శాస్త్రం ప్రకారం కాలిమట్టి, పాతమేకు, గ్రహించి నల్లగుడ్డలో శనీశ్వరమంత్రం లిఖించి అచ్చుట కాల్వలో విడువవలెను. నల్ల బ్రాహ్మణునిచే నువ్వులు, నూనె, బెల్లము, నవధాన్యాలు మున్నగు పదార్థాలు అభిషేకమునకు వినియోగించవలయును.


అమృతాది యోగములు

నక్షత్రము	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ	అమృ	సిద్ధ
భరణి	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ
రోహిణి	సిద్ధ	అమృ	అమృ	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ
మృగశిర	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
ఆర్ద్రా	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
పునర్వసు	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్యమి	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ
ఆశ్లేష	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ
మఖ	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	అమృ
పూ. ఫల్గుణి	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
ఉ. ఫల్గుణి	అమృ	సిద్ధ	అమృ	అమృ	మృత్యు	సిద్ధ	మృత్యు
హస్త	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు
చిత్త	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు
స్వాతి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	అమృ
విశాఖ	మృత్యు	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అనూరాధ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
జ్యేష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	ప్రబ	మృత్యు	సిద్ధ
మూల	అమృ	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ	సిద్ధ
పూ.షాఢ	సిద్ధ	ప్రబ	సిద్ధ	అమృ	సిద్ధ	ప్రబ	సిద్ధ
ఉ.షాఢ	అమృ	మృత్యు	ప్రబ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శ్రవణం	అమృ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ
ధనిష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శతభిషం	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ
పూ. భాద్ర	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు
ఉ. భాద్ర	అమృ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
రేవతి	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	ప్రబ

అమృ – అమృతయోగము　　సిద్ధ – సిద్ధ యోగము

ప్రబ – ప్రబలారిష్టము　　మృత – మృత్యుయోగము

శాంతి నక్షత్రములు



అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, అశ్లేష, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూ.షాఢ, పూ.భాద్ర, రేవతి. ఈ 18 శాంతి తారలు. వీనిలో జ్యేష్ఠ, మూల మిక్కిలి దోషతారలు. జ్యేష్ఠ చివరి 4 ఘు॥లు, మూల ప్రారంభమందలి 4 ఘడియలు అత్యంత దోషము. పుష్యమి 2వ పాదం కర్కాటక లగ్నం – పూర్వాషాఢ 3వ పాదం ధనుర్లగ్నం – చిత్త 2వ పాదం కన్యాలగ్నం, ఉత్తర 1వ పాదం సింహలగ్న మందు పగలు పుత్రజననం తండ్రికి, రాత్రి బాలికాజననం తల్లికి గండము.

మరియు, బహుళ చతుర్దశి, అమావాస్య, సంధ్యాకాలం, గ్రహణ సమయం వర్జ్యదుర్ముహూర్తము లందు – తల్లీ తండ్రీ సోదరులు – వీరి నక్షత్రములందు జననమైన మిక్కిలి దోషము, తప్పక శాంతులు జరపాలి.

నవవిధ శాంతులు

దుష్టనక్షత్రములందు స్త్రీలు రజస్వలలైనప్పుడు, గండ నక్షత్రములలో శిశుజననమైనప్పుడు జరుపవల్సిన శాంతి 9 విధములు. అవి దిగువనిస్తున్నాము. శాంతికిగాను తొమ్మిది పనులు చేయాలి.

1. **తైలావలోకనం :** కంచు లేదా మట్టిపాత్రలో తగినంత మంచినూనెపోసి అందులో పగడం – ముత్యం వుంచాలి. ఒకచోట ఉప్పు గుట్టగా పోసి – ఈ పాత్రను దానిపై వుంచి, ముందుగా గణపతిని పూజించి, అనంతరం తైలపాత్రను పూజించాలి. తదనంతరం – ఆ తైలంలో ఒకరి ముఖం ఒకరు చూసుకోవాలి.
2. **రుద్రాభిషేకం :** నక్షత్రం యొక్క దోష బలాన్ని బట్టి ఈ తంతు జరపాలి. అలాగని అతి ఖర్చులకు పోనవసరం లేదు. శక్తిమేరకు ముగ్గురుగాని, అయిదుగురుగాని, ఏడుగురుగాని, తొమ్మండుగురుగాని, పదకొండుగురుగాని, బ్రాహ్మణులను, యథాశక్తి నియమించి రుద్రన్యాసయుక్తముగా 11 పర్యాయములు శివాభిషేకము పూజ చేయించాలి. తదుపరి ఆ బ్రాహ్మణులను భోజన, తాంబూల, దక్షిణలచే సంతోషింపజేసి వారి ఆశీస్సులను పొందాలి.
3. **సూర్యనమస్కారములు:** ఒంటికాలిపై నిలిచి – అరుణ మంత్రమును 108 పర్యాయములు జపించుచు చేయు నమస్కారమునకు సూర్య నమస్కారమని పేరు. దీనికి ఒకరుగాని, ముగ్గురుగాని, 5గురుగాని బ్రాహ్మణులను నియమించాలి.
4. **మృత్యుంజయ జపం :** దీనినే అపమృత్యుహరం అంటారు. యథాశక్తి బ్రాహ్మణులను నియమించి – లక్షసార్లు మృత్యుంజయ మంత్రజపం చేయించటం సాంప్రదాయం. తద్వారా అన్ని విధములైన అపమృత్యుదోషాలు తొలగిపోతాయి.
5. **నక్షత్ర జపం :** 27 గురు బ్రాహ్మణులను నియమించి – ఒక్కొక్క నక్షత్రమునకు 108 నుండి 1008 పర్యాయములు శాంతి మంత్రము జపించాలి.
6. **నవగ్రహ జపం :** నవగ్రహములకు 9 మంది విప్రులచే ఆయా శాంతి నిర్ణీత మంత్రములను జపించాలి.
7. **హోమము :** నవగ్రహముల పేరిట తగు హోమము (అగ్నిపూర్వకంగా) చేయించాలి.
8. **సువాసినీ పూజ :** శక్తిననుసరించి, తగినంత మంది ముత్తైదువలకు భోజన తాంబూలాదులిచ్చి పువ్వులు, పండ్లను సమర్పించి, నమస్కరించి వారి ఆశీస్సులు పొందాలి.
9. **ఈ ఎనిమిదింటి అనంతరం :** తగుమంది బ్రాహ్మణులకు సమారాధన చేయాలి. ఈ తొమ్మిది అంగములతో చేసినదీ – శాంతియనబడును. తద్వారా సర్వనక్షత్ర, గ్రహదోషములు – అపమృత్యు భయములు తొలగి సుఖశాంతులు లభిస్తాయి.

మాసాధిపతులు - దైవనామాలు

మాసము	మగ శిశువు	ఆడశిశువు
1. చైత్రము	కృష్ణ	భూదేవి
2. వైశాఖము	అనంత	కళ్యాణి
3. జ్యేష్ఠము	అచ్యుత	సత్యభామ
4. ఆషాఢము	చక్రి	పుణ్యవతి
5. శ్రావణము	వైకుంఠ	రూపవతి
6. భాద్రపదము	జనార్దన	ఇందుమతి
7. ఆశ్వయుజము	ఉపేంద్ర	ఇంద్రావతి
8. కార్తీకము	యజ్ఞేశ్వర	లక్ష్మి
9. మార్గశిరము	వాసుదేవ	వాగ్దేవి
10. పుష్యమి	హరనాథ	పద్మావతి
11. మాఘము	గోవింద	శ్రీదేవి
12. ఫాల్గుణము	పుండరీకాక్ష	సావిత్రి

ప్రయాణమునకు శుభసమయములు



శుభతారలు : అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, రేవతీ నక్షత్రములు శ్రేష్ఠములు. రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషం మధ్యమములు.తక్కిన తారలు నిషిద్ధములు. మంచి నక్షత్రము లందు వార శూలలూ, ఆనందాదియోగములూ చూచుకొని ప్రయాణించాలి. ఉభయ నక్షత్రములందలి 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు మరియు కృష్ణ 1 మంచివి.

శుభవారములు : తూర్పునకు మంగళవారం, దక్షిణమునకు సోమ, శనివారాలు, పడమరకు బుధ, గురువారాలు, ఉత్తరమునకు ఆది, శుక్రవారాలు మంచివి.

ప్రయాణమునకు కూడని తిథి వార శూలలు

దిక్కు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు
తూర్పు	1-9	శని-సోమ	జ్యేష్ఠ-ధనిష్ఠ	తుల-కుంభం
ఆగ్నేయం	3-11	శని-గురు	....	మకరం
దక్షిణం	5-13	గురు	శ్రవణం-అశ్విని	మీనం-వృశ్చికం
నైఋతి	4-12	సోమ-శుక్ర	...	కర్కాటకం
పడమర	6-14	ఆది-శుక్ర	రోహిణి-పుష్యమి	ధనుస్సు-సింహం
వాయవ్యం	7-15	ఆది-మంగళ	....	మేషం
ఉత్తరం	2-10	బుధ-మంగళ	పుబ్బ-హస్త	కన్య, వృషభం
ఈశాన్యం	8-30	బుధ	......	మిథునం

పై చక్రమందు చెప్పబడిన శూలలలో ప్రయాణము చేయరాదు. మరియు ఏకాదశీ సోమవారం, ద్వాదశి శనివారం, షష్ఠీ గురువారం, తదియ బుధవారం, అష్టమీ శుక్రవారం, నవమి ఆదివారం, పంచమీ మంగళవారం – ఇవి దగ్ధయోగములు. కావున ఈ రోజులలో అస్సలు ప్రయాణము చేయరాదు.

కొత్తకాపురం

ఆడపిల్లలను క్రొత్తగా కాపురమునకు పంపుటకు ఆది, మంగళ, శుక్ర వారములు పనికిరావు. పునర్వసు నక్షత్రము దోష భూయిష్టము.

నిర్ఘ్య విషయములు


నిషిద్ధకాలములందు తప్పనిసరి ప్రయాణమైనచో ఆదివారం బంగారమును, సోమ-వస్త్రం, మంగళ-ఆయుధం, బుధ-పుస్తకం, గురు-గొడుగు-టోపీ-తలపాగాలలో ఒకటి, శుక్ర-చెప్పులు లేదా వాహనం, శని – కంఠమున ధరించు వస్తువును ప్రయాణ మార్గములో ఎవరి ఇంటనైనా నిర్ఘ్యముంచుకొని-అవసరవేళ శుభ శకునమున ప్రయాణమై వెళ్ళవచ్చు.



మహిళలకు శుభాశుభ ముహూర్తములు


ప్రథమ రజస్వలా విషయములు

1. **శుభతారలు :** ఈ విషయములో నక్షత్ర బలమునకు పట్టు ఎక్కువ. దోష నక్షత్రమైనచో అధికశాంతి చేయించాలి. అశ్వి, రో, మృ, ఆర్ద్ర, పుష్య, ఉత్తరాత్రయ, చి, స్వా, వి, అనూ, మూ, శ్ర, ధ, శత, రేవతి మంచివి. భర్త యొక్క జన్మనక్షత్రము అమితహాని. వివాహాలకు వరుని జన్మతారను, వధువు ప్రథమ రజస్వలా తారనూ పరిశీలించి తీరాలి.
2. **శుభతిథులు :** 3, 5, 7, 10, 11, 13, 15 శుభం. తక్కిన వాటికి శాంతి.
3. **శుభవారములు :** గురు, శుక్ర మంచివి. సోమ, బుధ, సామాన్య శాంతి. ఆది, మంగళ, శనివారములు అధిక శాంతి.
4. **శుభలగ్నములు :** వృష, మిథు, కర్కాటక, కన్యా, తులా, ధనూ, మీనలగ్నములు మంచివి. తక్కినవి చెడ్డవి. అయినప్పటికినీ లగ్నము శుభబలయుతమైనచో సామాన్య శాంతి చాలును.
5. **వేళావిశేషములు :** ప్రాతః కాల చిరసౌభాగ్యం, ఉషర్వేళ సౌభాగ్యలోపం, పుర్వాహ్నం పుణ్యక్షేత్ర దర్శనం, మధ్యాహ్నం ధనవతి, పుత్రవతి, సాయంత్రం జారగుణం – సంధ్యలు చెడుప్రవర్తన, అర్ధరాత్రి బాల్యవైధవ్యం, సమయాన్ని బట్టి శాంతులు జరపాలి.
6. **రాత్రి శంక :** రాత్రివేళ రజస్వలయైనచో ఆ రాత్రిని 3 భాగాలు చేయగా తొలి రెండు భాగములు పూర్వ దినము, మలిభాగము పరదినము.
7. **దుస్తులు :** చిరుగుల్లేనివీ, మంచివీ, శుభ్రమైనవీ, గట్టివీయైన వస్త్రాల్లో ప్రథమ రజస్వలయగుట క్షేమం. దుస్తుల రంగులను బట్టి ఫలితములు వేరుగా ఉంటాయి. తెల్లటి వస్త్రములు సర్వశుభప్రదములు.



8. **నూతన వస్త్రాభరణములు ధరించుట :** సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. మంగళ వారము కీడు, అశ్వి, హ, చి, స్వా, వి, అనూ, ధనిష్ఠ, శ్రవ, రేవతి తారలు మంచివి. ఉత్తరాత్రయం, పుష్య, పున తారలు చెడ్డవి, చెడ్డ నక్షత్రాలున్న రోజున, మంగళవారం నాడు – కొత్తబట్టలూ, నగలూ ధరించకూడదు.
9. **కన్యలు ముక్కు కుట్టించుకొనుటకు :** అశ్వి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, శ్ర, ధ, రేవతీ తారలందు – శుక్లపక్ష 2, 3, 5, 7, 10 తిథులలో సోమ, బుధ, గురు శుక్రవారములందు ఉదయం క్షేమం.
10. **క్రొత్తగా కాటుక వాడుటకు :** ఆది, శుక్ర, శనివారములును అశ్వి, చి, స్వా, వి, అనూ, ధని, రేవతీ తారలును మంచివి.

శుభకార్యములకు శుభసమయములు



1. **వివాహనిశ్చయ తాంబూలములకు :** శుక్లపక్షంలో 11, 13, 15 తిథులు, ఉభయ పక్షములలోనూ 2, 3, 5, 7, 10 తిథులు, – ఆది బుధ, గురు, శనివారములును మంచివి. అశ్విని, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం – ఈ నక్షత్రాలలో లగ్నమునకు 5 – 9 స్థానములలో పాపగ్రహములు లేనప్పుడు నిశ్చయ తాంబూలములు పుచ్చుకొనవలెను.

2. పెండ్లికొడుకు, పెండ్లికుమార్తెను చేయుటకు :




మంచి తిథులతో కూడిన ఆ, బు,గు, శని వారములును పున, పుష్య, అశ్వి, అనూ, హ, చి, స్వా, శ్రవ, ధనిష్ఠ మంచివి. లగ్నాత్తు 5 – 9 స్థానములు శుద్ధిగా యుండవలెను.



3. వివాహమునకు శుభవేళలు : మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసములు శ్రేష్ఠం. మార్గశిర, కార్తీక మాసములు మధ్యమం. చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, పుష్యమాసములు అధమములు. శుక్లపక్షంలో 2, 3, 5, 7, 9, 10, 13, 14, 15 తిథులు, బహుళపక్షంలో 1, 2, 5, 7, 9, 10 తిథులు బుధ, గురు, శుక్రవారములు మంచివి. రోహిణి, మృగశిర, మఖ, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతీ నక్షత్రములూ – మేష, వృషభ, మిథున, సింహ, కన్య, తుల, ధనుర్మీన లగ్నములు శుభప్రదములు. మిగిలిన లగ్నములలో చేయరాదు. సప్తమశుద్ధి ప్రధానము. ముందుగా కుమారునకు ఉపనయనము చేయవలెను. పిదప కుమార్తెకు పెండ్లి చేయవలెను. ఏకోదరులకు ఆరునెలలలో పునః వివాహము చేయరాదు. కాని ఫాల్గుణ మందు ఒకరికిని, మీనేతర చైత్రమాస మందొకరికిని పెండ్లిచేయవచ్చును. అష్టమ శుద్ధిని కూడా చూడవలెను. కూతురుకు, కొడుకుకు ఒకే లగ్నంలో పెండ్లి చేయకూడదు.


4. పెండ్లిపీట : 5" వెడల్పు, 6"ఎత్తు, 37" పొడవు వుండాలి.



5. గర్భాదానం : ఈ తంతు రాత్రే జరపాలి. లగ్నంలో కాని, అష్టమంలో గాని గ్రహాలు వుండకూడదు. గురు చంద్ర శుక్రులు బలంగా వుండాలి. పంచపర్వాలు, శ్రాద్ధదినాలు పనికిరావు. వృషభ, కర్కాటక, కన్యా, తులా ధనుర్మీనలగ్నాలు మంచివి. సోమ, బుధ, గురు, శుక్రవారములు – 2, 3, 5, 7, 10, 13 తిథులు మంచివి. రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, ధని, శతభిష తారలు మంచివి. కానీ అవి వధూవరులలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు.

6. నిషేకం : 2, 3, 5, 7, 10 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు లగ్నశుద్ధి గల వృషభ, మిథున, కన్యా, తులా, ధనుర్మీన లగ్నాలు – అశ్వి, రోహి, ఉత్తరాత్రయం, హస్త, స్వా, అనూ, శ్రవ, శతభిషా తారలు శ్రేష్ఠం. సంధ్యావ్రత, శ్రాద్ధ పర్వదినములు, పగటి వేళలు పనికిరావు.

7. వివాహానికి మృతాశౌచ శంక : జ్ఞాతులు మరణించిన 1, సోదరులును పుత్రులు గాని మరణించిన $1\frac{1}{2}$, భార్య మరణించినచో 3, తల్లి మరణించిన 6 నెలలు, తండ్రి గతించిన 12 నెలలూ వదలి పెండ్లాడవచ్చును.



8. నవవధువు గృహప్రవేశం : పెండ్లి అయిన ఆరవ రోజు నుండి 16వ రోజు లోపల గృహప్రవేశము చేసేవారికి తిథివార నక్షత్రాలతో పనిలేదు. అనంతరమైనచో విషమ వర్షమాసాదులు చూసు కోవాలి.

వృషభ, మిథున, కర్కాటక, సింహ, వృశ్చిక, ధనూ, కుంభ, మీనలగ్నములు మంచివి. ద్వాదశ శుద్ధి చూడాలి. బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, రో, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, మఖ, మూ, పున, జ్యే, ధని, రేవతీ తారలు – 2, 3, 5, 7, 10 తిథులు మంచివి.

9. **నవ వధువు అత్తవారింట ఉండదగనివి :** వివాహమైన మొదటి సంవత్సరం క్రొత్త పెండ్లికూతురు అత్తవారింట జ్యేష్ఠంలో వుంటే బావగారికి, పుష్య, ఆషాఢాలలో వుంటే మామగారికి – అధికమాసంలో భర్తకు, క్షయ మాసంలో వధువుకు కీడు.

10. **నవవధువు పుట్టింట వుండదగనివి :** పెండ్లి అయిన పిదప వచ్చిన తొలి చైత్రమాసంలో క్రొత్త పెండ్లికూతురు పుట్టింట వుండకూడదు. ఉంటే, తండ్రికి గాని, కుటుంబ యజమానికి గాని హాని.

11. **గాజులు పెట్టుటకు :** 5వ నెలలోగాని, 7వ నెలలోగాని (బేసి నెలలలో) పెట్టవలెను.

12. **పుంసవన సీమంతములు :** 2, 3, 5, 7, 10, 13, 15 తిథులు – బుధ, గురు, శుక్రవారములు – రో, హ, చి, స్వా, పుష్య, ఉత్తరాత్రయం, పున, అనూ, శ్ర, ధని, శత, రేవతీ, తారలు – మేష, మిథున, ధనూ, కుంభ లగ్నములు మంచివి. 3వ మాసము పుంసవనము చేయుటకు, సీమంత మునకు 4, 6, 8 నెలలు మంచివి.




పురిటి విషయములు



1. **పురిటికి తెచ్చుటకు :** 7 లేదా 9వ నెలలో తేవాలి.
2. **పురిటి విధి :** తొలి రెండు పురుళ్ళు పుట్టింట, 3వ పురుడు అత్తింట పోయవలెను. 3వ పురుడు పుట్టింట పోసినచో శిశుహాని.
3. **బాలెంతరాలి పథ్యమునకు :** 2, 3, 5, 7, 9, 10, 11, 13, 15, తిథులు – రో, మృ, పున, పుష్య, అనూ, శ్ర, ధ, శత, రే, ఉత్తరాత్రయతారలు – బుధ, గురు, శుక్రవారములూ మంచివి. పథ్యలగ్నాత్తు పదవయింట పాపగ్రహముకాని, వీక్షణగాని లేకుండా చూడాలి.
4. **బాలెంత స్నానం :** పురుడయిన 11వ నాడే చేయించాలి. ఒకవేళ అట్లు కుదరని యెడల ఆది, మంగళ, గురువారములు అశ్వి, రోహిణి, మృగ, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, రేవతీ తారలు మంచివి.
5. **బాలెంతరాలు నీళ్ళు తోడుటకు :** పురుడైన 21, 23, 25, 27, 29 రోజులలో 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు – మృ, పున, హ, అనూ, మూ, శ్రవణ తారలూ కలిసివచ్చిన – సోమ, బుధ, గురువారాలలో అనూ, మూ, శ్రవణ తారలూ కలిసి వచ్చిన – సోమ, బుధ, గురువారాలలో ఏదోనాడు జలపూజ చేయించి, నూతిలో చేదవేయించి నీళ్ళు తోడించాలి.
6. **శిశువునకు మొలత్రాడు కట్టుటకు :** పురిటి శుద్ధినాడే కట్టుట శుభము. కుదరని ఎడల, మంచి తిథిలో అశ్వి, రో, మృ, పుష్య, ఉత్తరాత్రయము, హ, అనూ, మూ, రేవతీ తారలతో కూడిన మంగళవారమునాడు మొలత్రాడు కట్టుట మంచిది. ఈ తంతు 5వ మాసమందు చేయుట మంచిదని కొందరి మతము. వెండి, బంగారు తాడులుగాని, పసుపు,

తెలుపు త్రాడులుగాని కట్టవలెను. మొలత్రాడునకు నల్లపూసలు, రాగి కాని, పురిటివేళ తీసిన శిశువు బొడ్డుగాని కట్టినచో గాలీ ధూళీ దోషములు సోకకుండా ఉంటుంది.



7. **ఉయ్యాలలో వేయుటకు :** జననాది 1, 3, 5 నెలల్లో వర్జ్య దుర్ముహూర్తములు లేనివేళ, అష్టమశుద్ధి గల వృష, మి, కర్కాటక, కన్యా, తు, ధ, మీన లగ్నములలో శిశువు యొక్క శిరస్సు తూర్పు దిశగా ఉండునట్లుగా తొట్టెలో పరుండబెట్టవలెను. ఇందుకు సో, బు, గు, శుక్రవారములు 2, 3, 5, 7, 10, 13 తిథులు, అశ్వి, రో, మృ, పున, పుష్య, హ, చి, అనూ, రే, ఉత్తరాత్రయ తారలు మేలు.

8. **పురిటి శిశువు గృహాంతరము చేర్చుటకు :** 1, 2, 3, 5, 7, 10, 11, 12, 13, 15 తిథులలో అశ్వి, మృ, పున, పుష్య, హ,చి, అనూ, రేవతీ తారలలో చంద్రబలము బాగుగా ఉన్నపుడు బుధ, గురు, శుక్ర వారములలో శుభగ్రహ వీక్షణములలో నున్న కన్య, కుం, తు, మ, వృశ్చిక లగ్నములు శుభము.

బిడ్డల విషయమై శుభాశుభములు

1. **నామకరణమునకు :** సో, బు, గు, శుక్రవారములు 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు – అశ్వి, రో, మృ, పున, పుష్య, మ, హ, స్వా, చి, అనూ, శత, ఉత్తరాత్రయ తారలు – అష్టమ శుద్ధిగల వృష, సిం, వృశ్చి, కుంభలగ్నములు మంచివి. బిడ్డ పుట్టిన 11, 21, 29 దినములలో గాని, 3వ నెలలో గాని పేరు పెట్టాలి.

2. **కేశ ఖండనం :** 2, 3, 5, 7, 10, 13 తిథులూ సో, బు, గు, శుక్రవారములు అశ్వి, మృ, పున, పుష్య, శ్ర, ధ, శతభిషా తారలూ మంచివి. స్త్రీ శిశువులకు బేసి మాసము, మగబిడ్డలకు సరిసమాసము మేలు.

3. **ముక్కు, చెవులు కుట్టుటకు :** 6, 7, 8 నెలల్లో – శుక్లపక్షములో – అష్టమశుద్ధీ గురుబలమూ వున్న వృష, మి, కర్కాటక, కన్య, ధ, మీనలగ్నములలో పగటిపూట జరపాలి. భ, కృ, ఆరు, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, వి.జ్యే, మూలా అనే 11 తారలూ తప్ప తక్కినవన్నీ మంచివే. సో, బు, గు, శుక్రవారములూ 2, 3, 5 7, 10, 13 తిథులు శ్రేష్ఠమైనవి.

4. **అన్నప్రాశనము :** మగబిడ్డలకు 6, 8, 10, 12 నెలల్లోనూ – స్త్రీ శిశువులకు 7, 9, 11 నెలల్లోనూ లగ్న శుద్ధీ, దశమ శుద్ధీ కలిగిన వృష, మి, కట, కన్యా, ధ, మీన లగ్నములలోనూ మాత్రమే చేయాలి. అశ్వి, రో, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రే ఉత్తరాత్రయం – ఈ 15 తారలు మాత్రమే మంచివి. 2, 3, 5, 7, 10, 13 తిథులు – సో, బు, గు, శుక్రవారములు శ్రేష్ఠములు. ఈ తంతు మధ్యాహ్నం 12 గంటల లోపలనే జరిపించాలి.

5. **ఉపనయనము :** మూఢము, దక్షిణాయనం పనికిరావు. అనాధ్యయన రహితమైన 2, 3, 5, 7, 10 తిథులు అశ్వి, రో, మృ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, శ, ధ, శత, రేవతీ తారలు మంచివి.

తల్లిదండ్రులకు తారాబలం చంద్రబలం ప్రధానంగా చూడాలి. లగ్నానికి కేంద్రంలో పాపులుగాని, చతుర్థంలో రవిగాని అస్సలు పనికిరాదు. అష్టమశుద్ధి వుండితీరాలి.

6. దత్తత స్వీకారం : 2, 3, 5, 7, 10 తిథులు శుక్లపక్ష 11, 13 మంచివి. బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠం. రో, పున, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, శ్ర, ధ, రేవతీ తారలు మంచివి. లగ్నంలో శుభగ్రహాలు వుండాలి. లగ్నం శుద్ధిగా వుండి శుభగ్రహ వీక్షణలుండాలి. ముఖ్యంగా లగ్నాత్ పంచమంలో పాప గ్రహాలు కాని, వారి వీక్షణ గాని ఉండకూడదు.



విద్యా శుభ విషయములు

1. అక్షరాభ్యాసము : బిడ్డ 5 సం॥రాల (5 నెలల 5 రో॥లు) వయసులోవుండగా, ఉత్తరాయణంలో గురు, శుక్రమౌఢ్యములు లేనప్పుడు అనాధ్యాయ రహితంగా చూసి, అష్టమశుద్ధి గల మేష కటక, తులా, మకర లగ్నాలలో పగటి పూటనే జరిపించాలి. 2, 3, 5, 7, 10 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారములు అశ్వి, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, రేవతీ, తారలూ మంచివి. (కొందరు ఆరుద్ర, జ్యేష్ఠ, మూల కూడా మంచివేనంటున్నారు.)

2. వేదవిద్యారంభమునకు : 4, 8, 9, 14, 15 తిథులు పనికిరావు. 7, 13 మధ్యమము. తక్కిన తిథులలో గురుపాదులు నిర్ణయించిన తిథినాడు అశ్వి, రో, ఆరు, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, మూ, శ్ర, రేవతీ తారలున్నప్పుడు ద్విస్వభావరాశులు లగ్నమైతే శుభం.

3. గణిత విద్యాభ్యాసం : రో, ఆరు, పుష్య, హ, అనూ, శత, పూర్వాభాద్ర, రేవతీ తారలు, బుధ, గురువారములు మంచివి.

4. భాషా విద్యాభ్యాసం : 2, 3, 5, 7, 10 తిథులు ఆది, మంగళ, శనివారములు. భ, ఋ, ఆరు, మఖ, పుబ్బ, వి, జ్యే, పూ. షాఢ, ఉ.షాఢ, శత, పూ. భాద్ర, రేవతీ తారలు మంచివి. చంద్రయుక్తమైన స్థిరలగ్నం క్షేమం.

5. వ్యాకరణము నేర్చుటకు : 2, 3, 5, 7, 10 తిథులలో అశ్వి, రో, మృ, ఆరు, పున, పుష్య, హ, చి, స్వా, వి, అనూరాధ నక్షత్రములలో సోమ, బుధ, గురు, శుక్రవారములలో ఈ విద్యాభ్యాసారంభము శుభము.

6. ధర్మశాస్త్ర పురాణాది ఆర్షవిద్యలకు : అశ్వి, మృ, పుష్య, హ, చి, స్వా, వి, అనూ, ధ, శత, రేవతీ నక్షత్రములు మంచివి.


7. న్యాయశాస్త్ర విద్యారంభమునకు : అశ్వి, రో, పున, పుష్య, స్వా, శ్ర, హ, శత, ఉత్తరాత్రయం – ఈ తారలు మంచివి.

8. వైద్య విద్యారంభము : 2, 5, 7, 10 తిథులు – ఆది, సోమ, మంగళవారములు మంచివి. భ, కృ, రో, మఖ, పూర్వాత్రయం, విశాఖాతారలు విడచి తక్కిన నక్షత్రాలన్నీ మంచివే.

9. సంగీత నాట్యములకు : సోమ, బుధ, గురు, శుక్రవారములు ఉత్తరాత్రయం. అనూ, పుష్య, హస్త, జ్యేష్ఠ, శత, ఆర్ద్ర, ధని, రేవతీ తారలు మంచివి.

10. తంత్రీ (వీణ వగైరా) వాయిద్యములకు : 5, 10, 13, 15 తిథులు బుధ, గురు, శుక్రవారములు – రో, మృ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, అనూ, ధని, శత, రేవతీ తారలు ఉత్తమములు.

11. తబలా మొ॥గు వాయిద్యములకు : అశ్వి, మృ, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతీ తారలును – బుధ, గురు, శుక్రవారములును 5, 10, 15, 3, 8, 13 తిథులును మంచివి.



వ్యాపారములకు శుభాశుభములు

1. **సాధారణముగా వర్తకమునకు :** 4, 9, 14 తిథులు మంగళ వారం, కుంభలగ్నం పనికిరావు. అశ్వి, రో, మృగ, పుష్య ఉత్తరాత్రయం, హ, చిత్త, అనూ, రేవతీ నక్షత్రములు శుక్రవారం చంద్రుడు లగ్నాధిపతిగా వుండి 3 - 11 స్థానాలలో పాప గ్రహాలూ పాపవీక్షణలు లేని లగ్నంలో ప్రారంభించాలి. కాని కొన్ని కొన్ని వ్యాపారాలకు కొన్ని కొన్ని ప్రత్యేక శుభవేళలుంటాయి. అవి దిగువ యిస్తున్నాము.
2. **బట్టల షాపులు :** 2, 3, 5, 7, 10 తిథులు - ఆది, మంగ, గురు, శుక్రవారములు - అశ్వి, రో, పున, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్రవ, ధనిష్ఠా శత, రేవతీ తారలును శ్రేష్ఠము.
3. **బట్టలకు రంగులు వేయు వ్యాపారమునకు :** 2, 3, 5, 7, 10 తిథులును ఆది, మంగ, గురు, శుక్రవారములును - అశ్వి, పుష్య, పున, హ, చి, స్వా, వి, అనూ, శ్రవ, ధనిష్ఠా తారలును శ్రేష్ఠము.
4. **పండ్ల వ్యాపారమునకు :** 2, 3, 5, 7, 10 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారములు రో, మృగ, పున, పుష్య, ఉత్తర, హ, చి, స్వా, శ్ర, ధ, పూ॥భాద్ర, ఉ॥భాద్ర రేవతీ తారలును ఉత్తమము.
5. **వెండి, బంగారు షాపులకు :** 2, 3, 5, 7, 10 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారములు - అశ్వి, రో, పున, పుష్య, హ,చి, స్వా, ఉత్తరాత్రయం, అనూ, శ్ర, ధ, శత, రేవతీ తారలును శ్రేయస్కరములు.
6. **ఇనుము, స్టీలు :** 2, 3, 5, 7, 10 తిథులును, బుధ, శనివారములు, అశ్వి, రో, మృగ, పుష్య, అనూ, స్వా, ఉ॥భాద్ర మంచివి.
7. **విస్కీ బ్రాంది వంటి మత్తు పానీయ వ్యాపారములకు :** 2, 3, 5, 7, 10, 11, 15 తిథులును మంగళ, శని, ఆదివారములును భరణి, ఆరుద్ర, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, జ్యేష్ఠ, మూల శతభిషా తారలును తులా, ధనుర్మకర, కుంభ, మీన, మేష, వృషభ లగ్నములును మంచివి.
8. **టి.వి., రేడియో ఎలక్ట్రానిక్స్ :** 2, 3, 5, 7 తిథులును సోమ, బుధ, శని వారములును మృగ, హ, చి, స్వా, అనూ, ఉ॥షా, శ్ర, ఉ॥భా నక్షత్రములు మంచివి.
9. **ఫ్యాన్సీ దుకాణములకు :** 2, 3, 5, 7 తిథులును సో, బు, శుక్రవారములు రో, మృ, పుష్య, హ, చి, శ్ర, ధనిష్ఠాతారలు యోగ్యమైనవి.
10. **జోళ్ళ షాపులకు :** కృ, మృగ, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం.
11. **ఎలక్ట్రికల్ సామాను, గాజు సామాను వ్యాపారములకు :** 2, 3, 5, 7, 10, 15 తిథులు, సోమ, మంగళ వారములును రో, మృగ, పుష్య, హ, చి, అనూ, ధ, ఉ॥భాద్ర తారలును శ్రేష్ఠములు.
12. **పుస్తకములు స్టేషనరీ :** 2, 3, 5, 7, 10 తిథులును సో, బు, గు, శుక్రవారములును - రో, మృగ, హ, స్వా, అనూ, ఉ॥షాఢ, శ్ర, శత, పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతీ తారలు ఉత్తమోత్తమములు.
13. **మందుల దుకాణము :** మంగళ, బుధ, ఆదివారములును, రో, మృగ, ఉత్తర, చి, స్వా, అనూ, ఉ॥షాఢ, శ్ర, ధనిష్ఠ తారలును శ్రేష్ఠములు. మృగ, ఉత్తర, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, ఉత్తరాత్రయ రేవతి తారలు మంచివి.

14. కిరాణా కొట్టుకు : సోమ, బుధ, గురు, శుక్రవారములును రో, మృగ, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతీ తారలును బాగుండును.

15. వీణ, తబల వంటి అన్నిరకాల వాయిద్యములకు : 3, 5, 8, 10, 13, 15 తిథులును బుధ, గురు, శుక్రవారములును – అశ్వి, మృగ, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతీ తారలును బాగుండును.

16. ఫర్నీచర్ షాపులకు : 2, 3, 5, 7, 10 తిథులును సోమ, బుధ, గురు, శుక్రవారములును రో, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హ,చి,స్వా, అనూ, శ్ర, శత, రేవతీ తారలును యోగ్యములు.

17. పేకాట క్లబ్బు (జూదగృహాలకు) : 2, 7, 8, 10, 12, 15 తిథులు. ఆది, మంగళ, శనివారములు – అశ్వి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, ఆశ్లేష, హ, చి, స్వా, అనూ, మూ, శ్ర, ధ, శతభిష తారలు మేష, సింహ, వృశ్చిక, మకర, కుంభలగ్నములు మంచివి.

18. రైసు మిల్లులకు : 2, 3, 5, 7, 10, 11 తిథులు సో, బు, గు, శుక్ర వారములు – అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, చి, స్వాతి, అనూ, శ్ర, రేవతీ తారలు చతుర్థాష్టమ శుద్ధి గల స్థిరలగ్నములూ లాభం.

19. హోటల్సుకు : 2, 3, 5, 7, 10 తిథులు సో, బు, గు, శుక్రవారములు అశ్వి, రో, మృ, పున, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, మూల, శ్ర, ధ, శత, రేవతి తారలు తృతీయ శుద్ధిగల శుభలగ్నమూ ఉత్తమం.

20. చిట్‌ఫండ్స్‌కు : 2, 5, 7, 10, 11 తిథులు బుధ, గురువారములు అశ్వి, రో, మృ, ఉత్తరాత్రయం,స్వా,అనూ,శ్ర,రేవతీ తారలు సప్తమమందు బలీయమైన శుభగ్రహమున్న వృష, మిథు, కర్కాటక, తులా, ధను, మీనలగ్నాలు శ్రేష్ఠం.

21. సినిమా వ్యాపారములకు (ప్రొడక్షన్ & డిస్ట్రిబ్యూషన్) : 2, 3, 5, 7, 10, 11, 13, 15 తిథులు – సో, బు, గు, శుక్రవారములు అశ్వి, రో, మృ, పున, పుష్య, ఉత్తర, స్వా, అనూ, ఉ॥భాద్ర, రేవతీ తారలునూ సప్తమ శుద్ధి కలిగి, శుక్రుడు బలముగా వున్న లగ్నమందును లాభము. శని బలముగా వుండవలెనని మరికొందరి అభిప్రాయం.

22. మోటారు వాహనాల వ్యాపారమునకు : 2, 3, 5, 7, 10 తిథులు సో, బు, గు, శుక్రవారములు అశ్వి, రో, మృ, పున, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, మూ, శ్ర, ధ, శత, రేవతీ తారలూ – యజమానికి శుభలగ్నములు చూడవలెను.

పశు మరియు మత్స్య సంబంధ ముహూర్తములు



1. పశుశాల వేయుటకు : 2,3,5,7, 10,11,13 తిథులు – సోమ, బుధ, గురు శుక్రవారములూ అశ్వ, మృగశిర, పుష్యమి, హస్త, మూల, పూర్వాభాద్ర నక్షత్రములును మంచివి. పుష్యమీ నక్షత్రమున్న గురువారమునాడు వృషభలగ్న మందలి, వృషభ నవాంశలో పశువులశాల వేసినచో విశేష శ్రేయస్సు కలుగుతుంది.


2. పశువులను కొనుటకు : బుధ, గురు, శుక్ర వారములును, అశ్విని, పున, పుష్య, హ, విశా, జ్యే, పూ.షా, ధని, పూ.భా, రేవతీ తారలు మంచివి.

3. పశువులను క్రొత్తగా ఇంటికి తెచ్చుటకు : ఆది, మంగ, శనివారములును భ, కృ, మృగ, ఆ, పున, మ, చి, స్వా, అనూ, మూలా తారలు మంచివి.

4. **పశువులను కట్టుటకు :** అశ్విని, మృగశిర, పుష్యమి, హస్త, మూల, పూర్వాభాద్ర నక్షత్రములు మంచివి.
5. **పశువులకు బంధము వేయుటకు :** ఆది, గురు, శుక్రవారములును, అశ్విని, మృగశిర, పుష్యమి, పుబ్బ, మూల, రేవతీ తారలును శ్రేష్ఠములు.
6. **పశువులను అమ్ముటకు :** అశ్విని, మృగశిర, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, విశాఖ, జ్యేష్ఠ, ధనిష్ఠ, రేవతీ తారలు సోమ, బుధ, గురు, శనివారములు క్షేమము.
7. **పడవల తయారీకి :** 2,3,5,7,10,13 తిథులూ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వి, రో, మృ, పున, పుష్య, హస్త, చిత్త, ఉత్తరాత్రయం, శ్రవ, అనూ, రేవతీ తారలును, వృష, మిథు, క, కన్యా, తులా, ధనుర్మీనములు మంచివి.
8. **పడవను నీటిలో దింపుటకు :** 2,3,5,7,10,11,13 బహుళ పాడ్యమీ తిథులును, సోమ, బుధ, గురు, శుక్రవారములును, అశ్వి, మృగ, హ, చి, స్వా, మూ, ఆశ్రే, మఖ, పూర్వాత్రయం, రే, విశాఖ తారలునూ, మేష, మిథున, కర్కాటక, తులా, మకర, మీన లగ్నములును యోగ్యములు.
9. **గాలము ముహూర్తము :** 1,2,3,4,5,7,10,13,15 తిథులు రో, మృగ, ఆరు, పున, పుష్య, పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, వి, అనూ, శ్ర, ధ, శత, రేవతీ తారలు వృషభ, మిథున, కర్కాటక, తులా, మకర, మీన, కుంభములు శుభం.
10. **వలను నీటిలో తడుపుటకు :** 1,5,7,10,11,15 తిథులు, సోమ, బుధ వారములు అశ్వి, రో, స్వా, శ్ర, అనూ, పుష్య, జ్యే, హ, పున, ఉత్తర, శత, మూల తారలు లాభకరమైనవి.
11. **వల ముడుచుటకు :** సోమ, బుధ, గురు, శుక్రవారములు రో, పుష్యం, ఉత్తరాత్రయం, ఆర్ద్ర, శ్ర, ధ, శతభిష తారలు శ్రేష్ఠం.

మృత విషయమై గృహవర్జన

1-2-3-6-9-12-14-30 తిథులు ఆది - మంగళ - శుక్ర వారములు దోషములు, చిత్త, మృగశిరా నక్షత్రములందలి మృతి విషయమై 3 నెలలు, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, విశాఖ పునర్వసులందైనచో 4 నెలలు; రోహిణి, మఘ, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులందైనచో 6 నెలలు; భరణి నక్షత్రమైన 1 నెల - ఆ గృహమును విసర్జించవలెను. చెడుతిథి, చెడు వారము అయి నక్షత్రము బాగున్నచో అర్ధదోషమగును. తిథి వారములతో నక్షత్రము కలిసినచో పూర్ణదోషము. తిథికంటే వారదోషము ఎక్కువ. శుక్రవారము కంటె మంగళవారము కీడు కల్గించును. ఈ వారములతో ద్వి - త్రిపాద - ధనిష్ఠా పంచక నక్షత్రములు కల్సినచో ఒక మరణముతో మరొక మరణము సంభవించు సూచన కలదు. కనుక గృహమును విసర్జించుట మంచిది.




వ్యవసాయ విషయ శుభవేళలు

1. **క్రొత్త భూమిలో వ్యవసాయమునకు ప్రవేశించుటకు :** ఆది, మంగ, బుధ, శుక్రవారములు శ్రేష్ఠము. సోమవారం మధ్యమము. అశ్వి, రో, మఖ, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, మూల, ధ, రేవతీ తారలు మంచివి.

2. ఎడ్లను కాడికి పూన్చుట : రేవతి, శతభిషం, జ్యేష్ఠ, విశాఖ, హస్త, పునర్వసు, రోహిణి, భర, అశ్విని తారలు – ఆది, గురువారములు మంచివి.



3. ఏరువాకకు దుక్కిదున్నుట : శుభతిథులు ఆది, మంగళ, గురు, శుక్రవారాలు శ్రేష్ఠము. అశ్వి, రోహి, మృగ, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వా, విశా, అనూ, మూల, ఉ.షాఢ, శ్రవ, ధని, శత, ఉ.భా, రేవతీ తారలూ – వృష, మిధు, కన్యా, ధనుస్సు, వృశ్చిక లగ్నములూ మంచివి. మేష, కర్కాటక, సింహ, తులా, మకర, కుంభములు హాని.



4. విత్తనములు చల్లుటకు : చల్లబోయెడి విత్తనముల రంగునుబట్టి ఆ రంగు ఏ గ్రహముదో ఆ గ్రహవారములో చల్లుట మంచిది. మొత్తము మీద అన్ని విత్తనములకునూ భరణి, కృత్తిక, ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష, పూర్వాత్రయ, విశాఖ, జ్యేష్ఠా తారలు తప్ప తక్కిన నక్షత్రములతో కూడిన బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. వీనికి కూడా ఏరువాక లగ్నములే మంచివి.

5. పొల పెట్టుటకు : 3,5,8,10,13,15 తిథులు – ఆది, గురు, శుక్రవారములు అశ్వి, రోహి, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, రేవతీ తారలునూ మంచివి.


6. వరి ఆకు ఊడ్చుటకు : మొలకపైరు ఊడ్చుటకు 4–9–14 తిథులు, రేవ, ధని, మూ, అనూ, స్వా, చి, హ, ఉత్తర, మఖ, పుష్య, మృగ, రో, అశ్వినీ, తారలు సోమ, బుధ, గురు, శుక్రవారాలు శ్రేష్ఠం.

7. కుప్ప వేయుటకు, నూర్చుటకు : మూల, ఉత్తరాత్రయం, శ్రవణం, మృగశిర, పున, ధని, రేవ, రోహి, అనూ, మూల, స్వాతీ, తారలునూ, స్థిరలగ్నములును, బుధ, గురు, శుక్రవారములునూ మంచివి.

8. ప్రత్తి చేను వేయుటకు : అశ్వి, భర, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, మూల, రేవతీ తారలు – ఆది, గురువారములు కన్యా, మీన, కర్కాటక లగ్నములు మంచివి.

9. ధాన్యము, అపరాలు మొదలైనవి రాశి కొలతలు : గురు, శుక్రవారములు శ్రేష్ఠము, తక్కినవి చెడ్డవి.

10. అన్ని జాతుల విత్తనాలు భద్రపరచుటకు : మూ, ఉత్తరాత్రయం, శ్ర, మృ, పున, ధని, రో, రే, స్వా, అనూరాధ తారలు – సోమ, బు, గు, శుక్రవారములు – 1, 3, 5, 6, 7, 10, 11, 12, 1,3, 15 తిథులు – 3,6 స్థానాల్లో శుభులున్న కర్కాటక – సింహ, మకర, మీన లగ్నములు మంచివి.



11. పొలము నుండి క్రొత్తధాన్యం తెచ్చుటకు : రో, చిత్త, రేవ, మృగ, అనూ, పుష్య, హస్త అను 7 నక్షత్రములందును – సోమ, గురు, శుక్ర వారములందును – తారబలం చంద్ర బలముల – వర్జ్య దుర్ముహూర్తములు లేని శుభవేళలో తెచ్చుకొనవలెను.

12. పొగాకు తోటకు : అశ్వి, భర, మృగ, ఆరుద్ర, పుష్య, స్వాతీ తారలు – ఆది, మంగళ, గురువారములు మంచివి.

13. **శనగ, కంది, గోధుమ విత్తులు జల్లుటకు :** రో, పున, ఉత్తరాత్రయం, స్వాతీ, అనూ, మూల, శ్రవ, ధని, రేవతీ తారలు బుధ, గురు, శుక్రవారములు – కర్కాటక, ధనూ, తులా, వృషభ, సింహ, వృశ్చికరాశులు మంచివి.

14. **ఉల్లి, కంది తోటలకు :** రేవ, అశ్వి, అనూ, స్వా, శత, పున, జ్యే, శ్ర, పుష్య, మూ, హ, ఉత్తర, మృగశిర తారలు – ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములలో సూర్యోదయమందు పైరు పెట్టవలెను.

15. **ఖర్జూర, పోక, కొబ్బరి తోటలకు :** అశ్వి, మృగ, పుష్య, హస్త, అనూ, మూలా తారలు – బుధ, గురు, శుక్రవారాలు – శుభతిథులు, స్థిర లగ్నాలు.

16. **అరటి, మామిడి తోటలకు :** అశ్వి, పుష్య, ఉత్తరాత్రయం, అనూ, రేవతీ తారలు – 3, 5, 8, 10, 13, 15 తిథులు బుధ, గురు, శుక్రవారములలో – మేష, వృశ్చిక కన్యా, వృషభ లగ్నములు మంచివి.

17. **చెఱకు తోటకు :** రో, మృగ, ఉత్తరాత్రయం, చిత్త, అనూ, శ్ర, ధ, శత, రేవతీ మరియు కర్తరీ దోషములేని పుష్యమీ తారలును – సోమ, బుధ, గురు, శుక్రవారములును, శుక్ల పక్షమందలి 5 – 7–10 తిథులును – ధనుస్సు, తులా, మీన, వృశ్చిక, మిధున లగ్నములును మంచివి.

18. **గింజలు పాతరలో పోయుటకు :** భ, కృ, ఆర్ద్ర, ఆశ్రే, మఖ, పూర్వాత్రయం, జ్యేష్ఠాతారలూ, తప్ప తక్కినవి మంచివి. సోమ, బుధ, గురు, శుక్రవారములు వృష, మిధు, సింహ, కన్యా, వృశ్చి, ధనుస్సు, మీనం మంచివి.

19. **పొలము కాపలా కాయుటకు :** అశ్వి, కృ, చిత్త, మూ, ధనిష్ఠా, తారలు – బుధ, గురు, శుక్రవారములు మంచివి.

20. **పొలంలో చేపల చెరువు త్రవ్వించుటకు :** శుభతిథులు వారములు – అనూ, మఖ, హ, రే, ఉత్తరాత్రయం, రో, ధని, పూ.షాఢ, శత, పుష్యమీ తారలును శుభమాసములును మంచివి.

మరణ సంబంధ విషయములు

రోహిణి, మృగశిర, పునర్వసు, మఖ, ఉత్తర, చిత్త, విశాఖ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందును పాడ్యమి, విదియ, షష్ఠి, అష్టమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులందునూ, ఆది, మంగళ, శుక్ర, శనివారములందును మరణం కలిగిన దోషము. మంచిదికాదు. కేవలం తిథి వలన అర్ధదోషము వార, నక్షత్రము వలన ప్రతిపాద దోషము తిథి వార నక్షత్రముల వలన సంపూర్ణ దోషము.

రోహిణి, మృగశిర, మఖ, చిత్త నక్షత్రములందు మరణించిన 3 మాసములు, కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉత్తరాషాఢ నక్షత్రములందు మరణించిన 6 మాసములు, గృహమునందు మరణించినచో ఆ గృహము విడవవలెను. తదుపరి ఉదక శాంతి యిత్యాది శాంతులు చేసుకొని ఆ యింటిలో ప్రవేశించవలెను.

ఈ విషయము గురించి మృతకాల చక్రానుసారము నడిచేది

మరణం రోజున రవి ఏ నక్షత్రము నందుండెనో అది మొదలు ఈశాన్య దిక్కు నుండి తూర్పుదిశగా మూల దిక్కులందు మూడు నక్షత్రములునూ 4 దిక్కులందు నాల్గేసి నక్షత్రము లందునూ ఆరోహణావరోహణ క్రమంలో వ్రాయవలెను. రవి లగాయతు లెక్కింపగా మృతకాల నక్షత్రము చక్రమునకు మధ్యన ఉంటే ఆ గృహము 45 రోజులు విడవవలెను. దాని చుట్టూ ఉన్న 8వ గదిలో ఉన్నచో 30 రోజులు వదలివేయవలెను. దానికి చుట్టూ ఉన్న ప్రహరీలో ఉన్న యింటి వారికి దోషము లేదు. దోషనక్షత్రములందు మరణం కలిగిననూ ఆ యిల్లు ఖాళీ చేయనవసరం లేదు. యింటిలోగాక, యింటియొక్క ఖాళీ స్థలములోనూ బయట ప్రదేశములందునూ చెడు తిథి, నక్షత్రవారములందు కలిగిననూ గృహం ఖాళీ చేయనవసరం లేదు.

కృ				ఆశ్లేష				మ
	రో			పుష్య			పు	
		మృ		పున		ఉ		
				ఆర్ద్ర				
భ	అశ్వ	రేవ	ఉ భా	మృత కాల చక్రం	హ	చి	స్వా	వి
				పూ. షా				
		పూ.భా		ఉ.షా		మూ		
	శత			అభి			జ్యే	
ధని				శ్రవ				అనూ

జాతాశౌచాదిక విషయములు

1. **నెల పురుడు :** మగశిశు జననం మొదలు 30 రో॥ స్త్రీ శిశు జననం మొదలు 40 రో॥ నెల పురుడు పట్టవలెను. శిశువుకు దంతములు రాకుండానే మృతిచెందితే తల్లిదండ్రులకి ఒకనెల అశౌచం. జ్ఞాతులకి స్నానంతో శుద్ధి, దంతములు వచ్చిన తర్వాత 3 సం॥ల లోపున మరణిస్తే తల్లిదండ్రులకు 30 రోజులు, జ్ఞాతులకు 1 రోజు అశౌచం. తదాది విప్రులలో ఉపనయనమయ్యేలోపు గాని – ఇతరులలో బిడ్డ గడికట్టే లోపలగాని అశుభం జరిగితే అందరికీ 3 రో॥లే అశౌచం. ఉపనయనమైన పిదప మరణిస్తే పక్షిణీదార్లకు స్నానమాత్ర శుద్ధి, తల్లిదండ్రులకూ జ్ఞాతులకూ 1 రో॥ అశౌచం. (తల్లిదండ్రులకు, తల్లిదండ్రులు, పినతండ్రి, పెత్తండ్రి, పినతల్లి, పెత్తల్లి, అత్తమామలు, మేనత్తలు, అన్నదమ్ములు, బావా మరుదులు, కూతురు, కూతురి సంతతి, తల్లిదండ్రులు – వారి వారి సంతతి – వీళ్ళంతా పక్షిణీదారులు. దత్తునికి కన్నవారూ – కన్నవారికి దత్తుడూ కూడా పక్షిణీదారులే. రజస్వల కాని బాలిక మరణిస్తే కేవలం స్నానశుద్ధి. వివాహితయైన స్త్రీ మరణిస్తే పక్షిణీదారులు కూడా మైలపట్టి తీరాలి.)
2. **పక్షిణ్యాశౌచం :** మృతి మొదలు – ఎప్పుడు తెలిసినా – పక్షిణీదారులకు త్రిరాత్ర శేషానశుద్ధి. మూడు రోజులపై బడి, పది రోజుల లోపల వింటే, విన్నది మొదలు 36 గంటలు మైల. పదిరోజుల పైబడి తెలిస్తే కేవలం స్నానమాత్ర శుద్ధి.
3. **ఏకజాతీయాశౌచము :** ముందుగా వినిన అశౌచముతో తరువాత వినిన అశౌచము కలసిపోవును. కాని 10 రో॥ పట్టవలసిన అశౌచము – 3 రో॥ అశౌచములో కలవదు.
4. **స్వీయజాతాశౌచము :** తల్లిదండ్రుల మృతాశౌచము విధిగా పాటించ వలెను. ఇది ఎందులోనూ లీనమవదు. ఈ అశౌచము ముందు సర్వాశౌచములూ నశించిపోవును.
5. **తర్పణ క్రమం :** ముందుగా తల్లిదండ్రులకీ, సవతి తల్లి, తల్లి తండ్రి, తండ్రి తండ్రి, ముత్తాతలు, భార్యా పుత్రులు, పినతండ్రీ, పెత్తండ్రులు, మేనమామ, కూతురు, బావలు, మరుదులు, అత్తమామలు, విద్యాగురువు, సద్గురువు, ప్రభువు, స్నేహితుడు – ఈ క్రమంలో తర్పణ లీయాలి. మాతామహ్యాదులను పితామహ్యాదులతో కలపక విడిగా తర్పణము లీయాలి. భార్యలు పోయినవారికి సభార్యానాం అనియు, బిడ్డలు పోయినవారికి సంతతే అని – భర్తృహీనులకు సభర్తృణం అనియు సగోత్రముగా తర్పణమీయవలెను. (సవతి తల్లికి వలెనే – సాపత్న్య సోదరులకు కూడా)
6. **సూతకాదుల ప్రారంభ నిర్ణయము :** జాతాశౌచ, మృతాశౌచ, రజస్వలాదులు రాత్రి జరిగినచో – రాత్రి కాలమును 3 భా॥ చేసి – తొలి 2 భా॥ లందైన పూర్వదినముగను – 3 భా ॥ యందైన పరదినముగనూ గణించవలెను. తల్లిదండ్రుల మృతికి 1 సం॥ము సూతకము. తానే కర్తయైన – సవతి తల్లి మృతికి 6 నెలలు సూతకము. స్వభార్య మృతికి 3 నెలలు సూతకము. ఇతరుల మృతియందు సూతకము సూచించబడలేదు.













ఎస్.ఆర్. బుక్‌లింక్స్

31-13-18, దానయ్యవీధి, మాచవరం, విజయవాడ-4, ఫోన్ : 0866-2436959, 94919 62759

